సాక్షి 24|7

గుంటూరు

సోమవారం 28-8-2017

'స్వగృహా'నికి గ్రహణం




- వైఎస్ హయాంలో రాజీవ్ స్వగృహ పథకానికి శ్రీకారం
- ఐదంతస్తుల నిర్మాణాలు పూర్తి
- ముగింపు పనులకు టీడీపీ హయాంలో గండి

7లో

ఈ నిర్మాణాలకు మోక్షం ఎప్పుడో?

రైతు దరిచేరని రథం

- అధికార పార్టీ నేతలకే కట్టబెట్టే యత్నం
- నిజమైన అర్హులకు అన్యాయం



కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి ట్రాక్టర్లు కొనుగోలు చేసి అప్పనంగా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రైతులకు రాయితీలు ఇస్తున్నామన్న ముసుగులో తమ అనుచరులకు, నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు 'రైతు రథం' అనే పథకాన్ని సృష్టించింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పూర్తయిన పంపకాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సాంకేతిక కారణాల పేరుతో ఇన్నాళ్లూ దరఖాస్తుల స్వీకరణకు సాకులు చెప్పి ముఖ్య నేతలు జాబితా సిద్ధం చేసే వరకు అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారు.

– సాక్షి, అమరావతి బ్యూరో

2లో

అపూర్వ సేవలు



ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. గవర్నర్ నరసింహన్, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీమోహన్, కలెక్టర్ లక్ష్మీకాంతం, సీపీ గౌతంసవాంగ్ పాల్గొన్నారు.

- 16లో



పల్లెకు జ్వరమొచ్చింది

- డెంగీ లక్షణాలతో రెండు రోజుల్లో ఇద్దరు మృతి
- ప్రబలుతున్న డెంగీ, మలేరియా, టైఫాయిడ్
- బెంబేలెత్తుతున్న బాధితులు

13లో



ఆత్మీయ సత్కారం

భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) ఆధ్వర్యాన విజయవాడలోని ఐవీ ప్యాలెస్‌లో ఆదివారం 'క్రిమినల్ లా అండ్ మ్యారేజ్' అనే అంశంపై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ లావు నాగేశ్వర రావును హైకోర్టు జడ్జి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, ఐఏఎల్ ప్రతినిధులు ఆర్ఎస్ చీమా, జితేంద్ర శర్మ, ఐ.ప్రభాకర్, చలసాని అజయ్‌కుమార్ తదితరులు గజమాలతో సన్మానిస్తున్న చిత్రమిది.

- మెయిన్‌లో


సీనియర్స్ విభాగం విజేత జట్టుతో అతిథులు

లయోలాలో ముగిసిన
రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

గుంటూరు రూరల్: క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని కృష్ణా జిల్లాకు చెందిన వాలీబాల్ ఇంటర్నేషనల్ చీఫ్ రిఫరీ డానియెల్ అన్నారు. రెండు రోజులుగా నల్లపాడు లయోలా పాఠశాలలో జరుగుతున్న ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల ఐసీఎస్ఈ, ఐఎస్ఈ పాఠశాలల రాష్ట్ర స్థాయి 26వ వాలీబాల్ పోటీల ముగింపు వేడుకలో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లయోలా పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆంథోని మాట్లాడుతూ ఐసీఎస్ఈ, ఐఎస్ఈ పోటీలను నాలుగు సంవత్సరాలుగా తమ పాఠశాలలో నిర్వహించడం గర్వకారణమన్నారు. పీఈటీలను అభినందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజర్ సాయికిషోర్, అర్జున అవార్డు గ్రహీత సింగారావు, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆంద్రూస్, లయోలా తెలుగు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ ఫాదర్ సునీల్ పాల్గొన్నారు.

విజేతలు వీరే..

చివరి రోజు జరిగిన ఫైనల్స్‌లో సీనియర్స్ విభాగంలో నూజివీడు ఎస్డీఏ హయ్యర్ సెకండరీ స్కూలు, రాజమండ్రికి చెందిన ఫ్యూచర్ కిడ్స్ పబ్లిక్ స్కూల్ జట్లు తలపడ్డాయి. 19 పాయింట్ల అధిక్యతతో నూజీవీడు జట్టు విజయం సాధించింది. జూనియర్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన మలక్‌పేట సెయింట్ జోసఫ్ స్కూల్, హైదరాబాద్ సెయింట్ ఆన్స్ స్కూలు జట్లు తలపడి 9 పాయింట్ల ఆధిక్యతతో మలక్‌పేట జట్టు విజయం సాధించింది. విజేతలకు ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో స్టేడియంలో బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

రైతు దరిచేరని రథం

సాక్షి, అమరావతి బ్యూరో

- జిల్లాలో మందకొడిగా సాగుతున్న ఎంపిక ప్రక్రియ
- జాబితాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్న ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు
- ఏకపక్షంగా అధికార పార్టీ నేతలకే ట్రాక్టర్లు కట్టబెట్టేయత్నం
- నిజమైన లబ్ధిదారులకు అన్యాయం
- జిల్లాకు 600 ట్రాక్టర్ల కేటాయింపు



టీడీపీ ప్రభుత్వం రైతు రథాల పేరుతో అధికార పార్టీ నేతల అనుచరులకు, నాయకులకు రాయితీపై ట్రాక్టర్లు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. పథకంలో భాగంగా జిల్లాకు 600 ట్రాక్టర్లు మంజూరు కావడంతో నాయకులు ఎవరికి వారు వాటిని దక్కించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. మంజూరైన ట్రాక్టర్ల సంఖ్యను బట్టి ఒక్కో నియోజకవర్గానికి 40 చొప్పున కేటాయించినట్లు సమాచారం. ఆ ప్రాంతపు ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలను బట్టి కూడా పంపకాలు ఉంటాయనే మరో చర్చ కూడా సాగుతోంది. జూన్‌లోనే ఈ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినప్పటికీ జిల్లాలో ఎంపిక ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ప్రభుత్వం పథకంలో మార్పులు చేస్తున్నామని ప్రకటించడంతో మరికొంత జాప్యం జరిగింది. వెబ్‌సైట్ తెరుచుకోక కొన్నాళ్లు, మీసేవలో సేవలు అందక మరికొన్నాళ్లు ఆలస్యమైంది. ప్రస్తుతం నాలుగు చక్రాల డ్రైవింగ్ ట్రాక్టర్‌కు రూ.2 లక్షలు, రెండు చక్రాల డ్రైవింగ్ ట్రాక్టర్‌కు రూ.1.50 లక్షల రాయితీ ఉంటుందని ప్రభుత్వం చెప్పింది. ఖరీఫ్ గడువు ముగుస్తున్నందున మరింత జాప్యం చేస్తున్నట్లు రైతులు చర్చించుకుంటున్నారు.

నేతలు చెప్పిన వారికే..

ట్రాక్టర్ కోసం దరఖాస్తు చేసుకొనే రైతుకు రెండు ఎకరాల పొలం కలిగి ఉండాలని. అతనికి అంతకుముందు ట్రాక్టర్ ఉండకూడదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో ట్రాక్టర్ కోసం రాయితీ రుణాలు తీసుకొని ఉండకూడదంటున్నారు. అయితే ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు సూచించిన జాబితాలకే అధికారులు ఓకే చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది. 'మీ సేవ'లో ఎమ్మెల్యేలు సూచించిన జాబితాలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే, వాటికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమోదం తెలపాల్సి ఉందని విశ్వసనీయ సమాచారం. ఈ నెల 11 నుంచి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నప్పటికీ అధికార పార్టీ నేతలు సూచించిన జాబితాలే వ్యవసాయాధికారులకు చేరుతున్నట్లు తెలుస్తోంది. బాపట్ల, పెదకూరపాడు, రేపల్లె నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటికే జాబితా సిద్ధమైనట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికే కొన్నిజిల్లాల్లో అట్టహాసంగా ట్రాక్టర్ల పంపిణీ మంత్రుల చేతుల మీదుగా పూర్తి చేసింది. ట్రాక్టర్లు దక్కించుకున్న వారిలో అధికార పార్టీ నాయకులే ఎక్కువ మంది ఉన్నారనే ఆరోపణలు వినిపించాయి.

రాయితీ ట్రాక్టర్ల కోసం ప్రదక్షిణలు..

రాయితీ ట్రాక్టర్లు దక్కించేందుకు టీడీపీ నాయకులు ఇప్పటికే ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఒప్పటికే కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు బేరసారాలు చేస్తున్నట్లు, మరొకొందరు ట్రాక్టర్లు ఇప్పిస్తామని పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఈ తంతు ఎక్కువగా సాగుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నాయకుల ఒత్తిళ్లకు తాళలేక నేతలు తలకు మించిన భారంగా మారినట్లు తెలుస్తోంది. ట్రాక్టర్ కేటాయించాల్సిందేనని ప్రదక్షిణలు చేస్తుండటంతో తలలు పట్టుకుంటున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో నిజమైన లబ్ధిదారులకుఅన్యాయం జరుగుతుందనే ఆందోళన మొదలైంది. జాబితాలు రూపొందించే పని టీడీపీ నాయకులే నిర్వహిస్తున్నందున ఆపార్టీ వారికే ట్రాక్టర్లు దక్కుతాయనే చర్చసాగుతోంది. తమ పార్టీ నాయకులకు లబ్ధి చూకూర్చడానికి ప్రజాధనం వెచ్చించడం ఏమిటని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపికలను అధికార పార్టీ నాయకులకు సంబంధం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కోరుతున్నాయి.

రేపు సీపీఎస్ రద్దు కోరుతూ దీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్: నూతన పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఎస్టీయూ జిల్లా అధక్ష్య, ప్రధాన కార్యదర్శులు వీవీ శ్రీనివాసరావు, ఎస్.రామచంద్రయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక భద్రత లేని సీపీఎస్ రద్దు కోసం ఎస్టీయూ కృత నిశ్చయంతో పోరాటం చేస్తోందన్నారు. దీక్షకు వేలాదిగా ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తు గడువు సెప్టెంబర్ 18

గుంటూరు ఎడ్యుకేషన్: నవంబర్ 5న జరగనున్న జాతీయ ప్రతిభా ఉపకార వేతన (ఎన్ఎంఎంఎస్) పరీక్ష రాసేందుకు ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 18వ తేదీలోపు దరఖాస్తు చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. రఘుకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, మోడల్ హైస్కూళ్లలో ఎనిమిదో తరగతి విద్యార్థులు www. bseap. org వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. పరీక్ష ఫీజు జనరల్, బీసీ విద్యార్థులు రూ. 100, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులు రూ. 50 చొప్పున సెప్టెంబర్ 20లోపు చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాలకు ప్రభుత్వ పరీక్షల విభాగం వెబ్‌సైట్‌తోపాటు డీఈవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



కొల్లూరులో కారు బీభత్సం

- వినాయక మండపంలోకి దూసుకువచ్చిన కారు
- ఐదుగురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రుల్లో బాలుడి పరిస్థితి విషమం



గాయాల పాలైన బాలురు


అపస్మారక స్థితిలో క్షతగాత్రుడు

కొల్లూరు: మండల కేంద్రంలోని గాయత్రినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపంలోకి ఆదివారం రాత్రి ఓ కారు అతివేగంగా దూసుకొచ్చి బీభత్సం సృష్టించింది. ఘటనలో ఐదుగురు చిన్నారులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. తెలిసిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని గాయత్రినగర్ వినాయక ఉత్సవాల నిమిత్తం స్థానికులు మండపం ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి యువకులు, చిన్నారులు మండపం వద్ద కూర్చోగా ఓ కారు ఉన్నట్టుండి మండపం వైపు దూసుకువచ్చింది. అప్రమత్తమైన కొందరు మండపం నుంచి పరిగెత్తారు. ఈ పెనుగుడులో వేమూరుకు చెందిన చిన్నారులు షేక్ ఖాజామీరావలి, ఎన్.రామారావు, షేక్ సుభానితో పాటు కొల్లూరుకు చెందిన శౌంఠి నాగభూషణం, వీరంకి శివను కారు ఢీకొట్టింది. వీరిలో షేక్ సుభాని బలమైన గాయాలు తగిలాయి. బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. క్షతగాత్రులను 108లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కొల్లూరు పోలీసులు ఘటన స్థలానికి వచ్చి కారును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండపంలో ఉన్న యువకులు అప్రమత్తం కావడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. కాగా కారు పెసర్లంక ఎంపీటీసీకి చెందిందిగా తెలిసింది. కారు నడిపింది ఎంపీటీసీ కుమారుడేనని తెలుస్తోంది.

నవరత్నాలతో ప్రభుత్వానికి వణుకు


సభకు హాజరైన పార్టీ కార్యకర్తలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

- బూత్‌కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

చిలకలూరిపేట: నవరత్నాల ప్రకటనతో ప్రభుత్వానికి, టీడీపీ నాయకులకు వణుకు ప్రారంభమైందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని సయ్యద్ షాలుబుడే ముస్లిం షాదీఖానాలో నవ్యాంధ్రకు నవరత్నాలు సభ ఆదివారం నిర్వహించారు. సభకు పార్టీ సీనియర్ నాయకుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు నవరత్నాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేసింది, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే ఏం మేలు చేస్తుంది అనేది క్షుణ్ణంగా వివరించాలన్నారు. రైతులకు రుణ మాఫీ పేరున ఇప్పటికి ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ. 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు. రైతు భరోసా పేరున వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే రూ. 33 వేల కోట్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. రైతు భరోసా పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఏడాదికి రూ. 12,500 చొప్పున మొత్తం రూ. 50 వేలు ఇస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు ఏడాదికి రూ. 20 వేలు హాస్టల్ ఇతర అవసరాలకు ఇవ్వనున్నట్లు వివరించారు.

ఇళ్లు కట్టకుండా ముగ్గులు వేస్తున్నారు

వేలాది ఇళ్లు కడతామని మార్కింగ్ పేరున ముగ్గులు వేయటం, కొబ్బరికాయలు కొట్టడం తప్పించి ఒక్క ఇల్లు కట్టింది లేదన్నారు. దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇళ్లు నిర్మించారని గుర్తు చేశారు. కేంద్రం ప్రవేశ పెట్టిన అందరికీ ఇళ్లు పథకానికి సైతం రూ. 2.50 లక్షల భారం ప్రజల నెత్తిన మోపుతోందని, ఇంత మొత్తం చెల్లించటం నిరుపేదలకు సాధ్యమా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరు కారుస్తున్నారన్నారు. 108 ,104 వాహనాలకు ఇంధనం బిల్లులు చెల్లించని దౌర్భాగ్య పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరోగ్యవంతంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తారని వెల్లడించారు. బూత్ కమిటీ సభ్యులు పార్టీ సభ్యత నమోదుపైనా దృష్టి సారించాలన్నారు.

2 నుంచి బూత్ కమిటీ కన్వీనర్‌లకు శిక్షణ

బూత్ కమిటీ కన్వీనర్లకు సెప్టెంబర్ రెండో తేదీ నుంచి 11 తేదీ వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభానికి ముందే బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఓటర్‌ను కలిసి నవరత్నాల గురించి వివరించాలన్నారు. అన్న వస్తున్నాడు సందేశాన్ని ప్రజల్లో విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ , మండల, నాదెండ్ల, యడ్లపాడు కన్వీనర్లు ఏవీఎం సుభాని, చాపలమడుగు గోవర్ధన్, గొంటు శ్రీనివాస రెడ్డి, కల్లూరి విజయకుమార్, మాజీ మున్సి పల్ చైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు నాయుడు శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు జరీనా సుల్తానా, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఏయూ అభివృద్ధికి సమష్టి కృషి

- ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు



ఏఎన్‌యూ: ఆంధ్రా యూనివర్సిటీ అభివృద్ధికి కీలకమైన సహకారం అందిద్దామని పూర్వ విద్యార్థులకు ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు సూచించారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రా యూనివర్సిటీ వీసీ మాట్లాడుతూ 92 సంవత్సరాల చరిత్ర ఉన్న ఆంధ్రా యూనివర్సిటీ దేశానికి ఇద్దరు ఉప రాష్ట్రపతులను అందించిందన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది డిసెంబర్ 10వ తేదీన ఆచార్య సి.ఆర్. రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అమరావతి చాప్టర్‌తోపాటు జిల్లాల వారీగా మరిన్ని చాప్టర్‌లు నెలకొల్పుతామన్నారు. కృష్ణా యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలను దేశానికి అందిచిన ఘనత ఆంధ్రా యూనివర్సిటీదన్నారు. ఏఎన్‌యూ వీసీ ఆచార్య ఎ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీతో తనకు 33 సంవత్సరా సుధీర్ఘ అనుబంధం ఉందన్నారు. అన్నం పెట్టిన తల్లిలాంటి యూనివర్సిటీని అభివృద్ది చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య కేఆర్ ఎస్ సాంబశివరావు మాట్లాడుతూ వివిధ అంశాల్లో ఆంధ్రా యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులు గడించిందన్నారు. పారిశ్రామిక వేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి, ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ఏయూ పూర్వ విద్యార్థి, ఏఎన్‌యూ విశ్రాంత ఉద్యోగి నూతక్కి వెంకటప్పయ్య ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. సంఘ జాయింట్ సెక్రరీ రవిశంకర్ జీఎస్‌టీపై రచించిన తెలుగు పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు డాక్టర్ ఎం రామిరెడ్డి, ఆచార్య జంపాల రాజేష్, డాక్టర్ ఏవీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

1న సీపీఎస్ రద్దు కోరుతూ మిలియన్ మార్చ్

పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు


మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, పక్కన జిల్లా అధ్యక్షుడు సీవీఎస్ మణి తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టం (సీపీఎస్) రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. లాడ్జి సెంటర్లోని ఏఎల్ బీఈడీ కళాశాలలో ఆదివారం పీఆర్‌టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని సంఘ జిల్లా అధ్యక్షుడు సీవీఎస్ మణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస రాజు మాట్లాడుతూ 16 నెలల పీఆర్సీ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలన్నారు. హెల్త్‌కార్డులతో నగదు రహిత వైద్యాన్ని పూర్తిస్థాయిలో అందించే వరకూ మెడికల్ రీ-యింబర్స్‌మెంట్‌ను డిసెంబర్ 31 వరకూ కొనసాగించాలని కోరారు. జూనియర్ అధ్యాపక పదోన్నతుల్లో 40 శాతం పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు వర్తింపజేయాలన్నారు. దసరా లోపు ఉమ్మడి సర్వీసు రూల్స్ విడుదల చేయాలని కోరారు. సమావేశంలో భాగంగా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తెనాలికి చెందిన జీవీఎస్ రామకృష్ణను, గౌరవాధ్యక్షుడిగా ఎన్‌ఎపీసీ విద్యాసాగర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన జిల్లా గౌరవాధ్యక్షుడు ఏ. మరియదాసుకు నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు జి. సుబ్బారావు, జె. జ్ఞానేశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్షుడు డి. శ్రీను, జిల్లా నాయకులు ఏవీ నారాయణ, చంద్రశేఖర రెడ్డి, రాజాచౌదరి, ఆనందరావు, పి. శ్రీనివాస్, జె. లక్ష్మారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా జైనుల ఊరేగింపు



తెనాలి: పట్టణంలోని జైనులు ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన జైనుల పర్యూషన్ వేడుకలు ముగిసిన సందర్భంగా మహావీరుడి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి ఊరేగింపు చేశారు. జైన్ ఆలయం నుంచి ఆరంభమైన ఈ కార్యక్రమం గాంధీ చౌక్, బుర్రిపాలెం రోడ్డులోని గోశాల వరకు సాగింది. అక్కడ గోవులకు ఆహారం తినిపించారు. మార్గమధ్యంలో స్థానికులకు, దుకాణదారులకు మిఠాయిలు పంచారు. పట్టణ జైన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పలువురు మహిళలు, యువకులు ఏకరూప దుస్తులు ధరించి సందడి చేశారు.

అనురాగాల 'అమ్మ' ఒడి



ప్రత్తిపాడు: సృష్టిలో పేగు బంధాన్ని మించిన బంధం లేదు.అమ్మ ప్రేమను మించిన ప్రేమానుబంధాలూ లేవు. అమ్మ ఒడి అనురాగాల పొదరిల్లు..

తాను ఎంత కష్టపడినా..

తన బిడ్డకు ఏ కష్టం రాకూడదని భావిస్తుంది తల్లి.పసిబిడ్డను కంటికి రెప్పలా చూసుకుంటూ మురిసిపోతుంది మాతృమూర్తి.

అలాంటి చిత్రమే ఇది.

గుంటూరు-ప్రత్తిపాడు మార్గంలో ఏటుకూరు బైపాస్ వద్ద పుట్టగొడులు అమ్ముతున్న ఓ మహిళ తన బిడ్డను సైతం వెంట తెచ్చుకుని ఒడిలో పడుకోబెట్టుకుని పుట్టగొడుగుల అమ్మకాలు సాగిస్తుంది. తన మురిపాల పసికందుపై చినుకు వాలకుండా తన అమ్ముల పొదిలో బిడ్డను ఉంచుకుని, ఏడుస్తున్న బిడ్డను లాలిస్తూ.. పాలిస్తూ.. రక్షణ 'ఛత్రాన్ని' కప్పి తల్లి ప్రేమ వాత్సల్యాన్ని చాటుకుందీ సృష్టికర్త అమ్మ.



ఈరోజు

పిట్టలవానిపాలెం :

ఖాజీపాలెంలో సంత

మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది. ఈ సంతలో తాజా కూరగాయలు, ఎండు చేపలు, రొయ్యలు, ఏటి పీతలు లభిస్తాయి.

నేడు ప్రజావాణి

మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలోని అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నేడు 'మీకోసం'

కర్లపాలెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీకోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని సూచించారు.

కరెంటు బిల్లులు

పిట్టలవానిపాలెం మండలం జీఎన్‌పాలెంలో సోమవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

కర్లపాలెం: మండలంలోని గణపవరం గ్రామంలో రామాలయం వద్ద, పెదపులుగువారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు చెల్లించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల

నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
అర్జున్‌రెడ్డి	అన్నపూర్ణ
ఆనందో బ్రహ్మ	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస
ఖాజీపాలెంలో..	
నేనే రాజు నేనే మంత్రి	విజయలక్ష్మి
కర్లపాలెంలో..	
వివేకం	తిరుమల వెంకటేశ్వర
పిట్టలవానిపాలెంలో...	
జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జనాలు



అల్లూరు శివారు కుమ్మరిపాలెంలో విఘ్నేశ్వరుడు



ఖాజీపాలెం శివారులో పూజలు చేస్తున్న స్థానికులు



దుండివారిపాలెం నిమజ్జనానికి తీసుకువెళుతున్న గణేష్ విగ్రహం

పిట్టలవానిపాలెం : మండలంలోని అన్ని గ్రామాల్లో విఘ్నేశ్వరుడికి ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందెళ్లలో విఘ్నేశ్వరుడి నిలువెత్తు విగ్రహాలను వివిధ రూపాలలో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా జరిపించారు. వినాయకుడికి అత్యంత ఇష్టమైన పూలు, పండ్లను ఉంచి, పిండి వంటలను ప్రత్యేకంగా తయారు చేసి పూజా కార్యక్రమాలు చేశారు. పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు శివారు కుమ్మరిపాలెం, పున్నమ్మపేటలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహం వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమ్మరిపాలెంలో అన్నసంతర్పణ చేశారు. గ్రామ సర్పంచి బడుగు ప్రకాశరావు పాల్గొన్నారు.


ఘనంగా గణేష్ నిమజ్జనం

కర్లపాలెం: వినాయక చవితి వేడుకల్లో భాగంగా గణేష్ విగ్రహాలను ఆదివారం భక్తులు ఘనంగా నిమజ్జనం చేశారు. మండలంలోని దుండివారిపాలెం, నర్రావారిపాలెం, యాజలి గొడపాలెంలోని గణపతి విగ్రహాలకు నిమజ్జనం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై స్వామి విగ్రహాలను ఉంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా గణపతి విగ్రహాలను తుంగభద్ర కాలువలో నిమజ్జనం చేశారు.

ఆకట్టుకుంటున్న గణనాథులు




పాతనందాయపాలెంలో పూజలందుకున్న విఘ్నేశ్వరుడు



ఎంవీరాజుపాలెంలో పూజలందుకుంటున్న గణపతి

కర్లపాలెం: గణపతి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు ఆదివారం పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలను పలు రకాలైన పూలు, పత్రులతో విశేష పూజలు చేశారు. మండలంలో పెదపులుగువారిపాలెం, తమ్మలపల్లి, పెదగొల్లపాలెం, గణపవరం, కర్లపాలెం, నందాయపాలెం, చింతాయపాలెం, యాజలి, నల్లమోతువారిపాలెం, దమ్మనవారిపాలెం గ్రామాల ప్రజలు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. స్వామివారి భక్తిగీతాలను ఆలపించి పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

బండ్లమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉన్న చందోలు బండ్లమ్మ వారు

చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలు, పిట్టలవానిపాలెం గ్రామాల్లో ఉన్న శ్రీ బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయ ప్రాంగణంలో పొంగళ్లు పొంగించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలకు విరాళం



విద్యార్థులకు సాయం అందిస్తున్న వెంకట లక్ష్మీసౌజన్య

బాపట్ల: పట్టణంలోని బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కొండబోట్లువారిపాలెం సర్పంచి గాళ్ళ విజయ నిర్మల, జీకే నాయుడు కుమార్తె వెంకట లక్ష్మీ సౌజన్య రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం విద్యార్థులతో కూర్చొని భోజనం చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని, తొలిసారి ప్రభుత్వ ఉద్యోగంలో జీతం అందుకున్న సందర్భంగా సాయం చేస్తున్నట్లు తెలిపారు. చదువుతోనే మనుషుల మధ్య ఉన్నబేధాలు తొలగిపోతాయని వెంకటలక్ష్మీసౌజన్య తెలిపారు. గత ఐదేళ్లుగా పలుసార్లు బధిరుల పాఠశాలలో విద్యార్థులతో గడిపిన సౌజన్య ఉద్యోగం సాధించిన వెంటనే పాఠశాలను సందర్శించి సాయం అందించటం అభినందనీయమని ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింధుప్రియ, గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు బీవీ రమణ, వీరప్రసాద్, జీవీ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకాధికారి జయపాల్

బాపట్ల: అగ్నిప్రమాదాలపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని బాపట్ల అగ్నిమాపకాధికారి సీహెచ్ జయపాల్ తెలిపారు. పట్టణంలోని దేవుడిమాన్యంలో ఆదివారం అగ్నిప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించారు. మంటలను అదుపు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. గ్యాస్ సిలెండర్లకు ఉండే పైపులు ఏడాదికి ఒక్కసారి మార్చాలని తెలిపారు. స్థానికంగా ఉండే అగ్నిమాపక అధికారికి ఫోన్ చేయటంతో పాటు మంటలను అదుపు చేసేందుకు యువకులు ప్రయత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం ఎదురుచూపు!

- మూడో విడత రుణమాఫీ జమకాని వైనం
- అలంకారప్రాయంగా రుణమాఫీ పత్రాలు
- అసహనం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

పిట్టలవానిపాలెం:

రైతు రుణమాఫీ చేయడంలో అధికార పార్టీ ఒకడుగు ముందుకు..రెండడుగులు వెనక్కు వేస్తోంది. ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ చేస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం అమలులో మాత్రం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. కాలయాపన చేయడం ద్వారా మొదటి, రెండో విడతల్లో అందిన సొమ్ము కేవలం వడ్డీలకే సరిపోతుందని రైతులు వాపోతున్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు నష్టపోతే కనీసం ఇన్సూరెన్సు, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల విషయంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని ప్రశ్నిస్తున్నారు. 5 కోట్ల జనాభా ఉన్న రాష్ట్ర ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి సక్రమంగా అందడం లేదని, జన్మభూమి కమిటీల వల్ల అర్హులైన రైతులు పథకాలకు దూరమవుతున్నారని ఆరోపిస్తున్నారు. లక్షలాది మంది రైతులు మూడోవిడత రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని వాపోతున్నారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ కావడంతో చేతిలో చిల్లిగవ్వ లేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని బ్యాంకులలో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకుంటూ ఒక వైపు కరువుతో మరో వైపు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా మొదటి విడతగా రూ.8 వేల కోట్లు విడుదల చేసినట్లు, రెండో విడతగా రూ.4 వేల కోట్లు విడుదల చేయగా మూడో విడత రూ.5 వేలు విడుదల చేస్తామని బడ్జెట్‌లో కేటాయించారు.అయితే రుణమాఫీ మూడవ విడత రుణ విముక్తి పత్రాలను కూడా నేటి వరకు అందజేయలేదని రైతులు వాపోతున్నారు. కొందరు రైతులకు రెండో విడత రుణమాఫీ కూడా జమకాలేదని ఆ పత్రాలతో బ్యాంకులకు వెళ్లిన రైతులకు నిరాశే ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణమాఫీ, ఇన్సూరెన్సు, ఇన్‌పుట్ సబ్సిడీ రైతు ఖాతాల్లో జమ చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.



రుణమాఫీ ప్రచారం నిర్వహిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



పీవీపాలెం మండలంలో రుణ మాఫీ వివరాలు ఉన్న దృశ్యం

తక్షణమే జమచేయాలి



మూడో విడత రుణమాఫీ తక్షణమే జమచేయాలి. ఎన్నికల సమయంలో రూ.లక్షలోపు రుణం తీసుకున్నవారికి ఒకేసారి చెల్లిస్తామని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా జమచేస్తామని రైతులను మోసం చేశారు. రెండు విడతలు జమ చేసి మూడో విడత ఇంకెంతకాలం ఆపుతారు. –మద్దికర ధనగోవింధరెడ్డి, భవనంవారిపాలెం

పత్రాలు ఎందుకు?



రుణమాఫీ పత్రాలను ఇచ్చారు. వాటిని తీసుకుని బ్యాంకులకు వెళ్తే నగదు జమ కాలేదని చెబుతున్నారు. బ్యాంకుల చుట్టూ తిరగలేక అల్లాడిపోతున్నాం. వ్యవసాయ సీజన్ కావడంతో చేతిలో చిల్లిగవ్వ లేక అల్లాడుతున్నాం. రుణమాఫీ పేరుతో రైతులకు మోసగించడం ఎంతవరకు న్యాయం? –చిరసాని రామిరెడ్డి, చోడిపాలెం

వైఎస్సార్ పద్ధతి అనుసరించాలి



రుణమాఫీ పేరుతో విడతల వారీగా జమచేస్తున్న నగదు వడ్డీలకు సరిపోవడం లేదు. అదికూడా రైతులు పొలం పనులు మానుకుని ఆఫీసుల చుట్టూ తిరగడానికి సరిపోతుంది. రుణమాఫీ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు. రుణమాఫీ అంటే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతులు తీసుకున్న రుణాలను పూర్తిగా ఒకేసారి రద్దు చేశారు.అలా ఉండాలి. –నర్రా శ్రీనివాసరావు, మంతెనవారిపాలెం

ప్రచారం తప్ప ఏమీ లేదు



ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నామని ప్రచారం చేసుకోవడం మినహా ఎలాంటి ఉపయోగం లేదు. రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా చేయాల్సి ఉంది.అయితే బడ్జెట్ కేటాయింపులో రుణమాఫీ కోసం చాలా తక్కువ నిధులను కేటాయించారు. అంతా ప్రచార ఆర్భాటమే. కాని రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. –చిరసాని నారపరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు

200 మందికి కంటి పరీక్షలు


ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ ప్రకాశరావు

అల్లూరు(పిట్టలవానిపాలెం): గ్రామీణ ప్రాంతంలో ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అల్లూరు గ్రామ సర్పంచి బడుగు ప్రకాశరావు తెలిపారు. మండలంలోని అల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీ విజన్ కేర్ సెంటర్ అధినేత డాక్టర్ పి. భాస్కర్‌రావు, వైద్య బృందం 200 మంది రోగులను పరీక్షించారు.

గణేష్ ఉత్సవాలపై ప్రచారం

బాపట్ల టౌన్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని వెదుళ్ళపల్లి గ్రామంలో జేవీవీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిమజ్జనం సందర్భంగా రంగులు కొట్టుకోవద్దని సూచించారు. అదేవిధంగా గణేష్ ఉత్సవాలను మొదటగా మహారాష్ట్రలో లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు శ్రీరాములరెడ్డి, అక్కల చినవెంకటేశ్వర్లు, అయ్యప్పరెడ్డి, బడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యదర్శుల సమావేశం

కర్లపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో జె.ప్రశాంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు, ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సమావేశానికి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులంతా హాజరు కావాలని ఆమె కోరారు.

కాళికాంబ ఆలయంలో విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో కాళికాంబ సమేత వీరభద్రస్వామి

కర్లపాలెం: మండలంలోని అమ్మవారి ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. కర్లపాలెంలోని కాళికాంబ సమేత వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని కర్లపాలెం పెద్దింటమ్మ అమ్మవారికి, కొత్తనందాయపాలెం గ్రామంలోని దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం, పోలేరమ్మ, గుడారం కమ్మ, యాజలి గ్రామంలోని పుట్టలమ్మ అమ్మవారి ఆలయంలో, బుద్ధాం గ్రామంలోని పల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో నల్లమోతువారిపాలెంలోని శ్రీలలితా త్రిపుర సుందరి ఆలయం, పెద్దింటమ్మ ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అర్చనలు చేశారు. పసుపు, కుంకుమలతో అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆర్టీసీ కార్గో అండ్ కొరియర్ సర్వీసులు ప్రారంభం


ఆర్టీసీ కార్గో అండ్ కొరియర్ సర్వీసు ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ కె.వెంకటేశ్వర్లు

బాపట్ల టౌన్: ఆర్టీసీలో ఇప్పటి వరకు ఉన్న ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసు కాలపరిమితి ముగియటంతో ఆర్టీసీ కార్గో అండ్ కొరియర్ సర్వీసును ప్రారంభించిన ట్లు డిపో మేనేజర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. బాపట్ల డిపో ఆదివారం కొరియర్ సర్వీసును ఆయన ప్రారంభించారు. 12 నుంచి 24గంటలలోపు కస్టమర్లకు డెలవరీ ఇచ్చేవిధంగా ఆర్టీసీ చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.

మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.


మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు

రూ.50 గదులు – ఖాళీ లేవు

రూ.100 గదులు – ఖాళీ లేవు

రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు

వసంతోత్సవం – ఖాళీ లేవు

ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

జీజీహెచ్ వైద్యసేవలు

10 వ నంబరు గది – గుండె జబ్బులు

20 వ నంబరు గది – సిటిఎస్ సర్జరీ

26 వ నంబరు గది – పిడియాట్రిక్ సర్జరీ

24 వ నంబరు గది – రక్తపరీక్షలు

4 వ నంబరు గది – ఎక్సరే పరీక్షలు

12 వ నంబరు గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు

2 వ నంబరు గది – ఓపీ (ఉదయం 8 – 11.30 గంటల వరకు)

సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్యసేవలు లభిస్తాయి. డాక్టర్ ఆళ్ళగోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పాదిలప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు(బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు చేస్తారు.

–గుంటూరు మెడికల్

దుర్గగుడి సమాచారం

● తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.

● తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.

● ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.

● ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అంనతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.

● ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.

● మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.

● రా.10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు. సీట్లు 0 ఖాళీ.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 13 ఖాళీ.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 23 ఖాళీ.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు. సీట్లు 21 ఖాళీ.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 29 ఖాళీ.

గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 0 ఖాళీ.

గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 32 ఖాళీ.

గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 28 ఖాళీ.

గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 33 ఖాళీ.

గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 30 ఖాళీ.

గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 30 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం 500.10 అడుగుల వద్ద ఉంది. ఇది 115.4682 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 675, లాసెస్‌కు 74 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 749 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌జలాశయానికి 749 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 783.30 అడుగుల వద్ద ఉంది. ఇది 21.6486 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 3,506 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1,310 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 579, తూర్పు కాల్వకు 490, పశ్చిమ కాల్వకు 165, నిజాంపట్నం కాలువకు 318, హై లెవల్ చానల్‌కు 200 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

నిమ్మ ధరలు

తుళ్ళూరు : మండలంలోని రాయపూడి నిమ్మ మార్కెట్ లో ఆదివారం రైతులు విక్రయించిన నిమ్మకాయల ధరల వివరాలు ఇలా వున్నాయి. 50 కేజీల టిక్కీ ఫచ్చి నిమ్మకాయల ధర రూ. 700 నుంచి రూ.900 వరకు పలికింది. పండు నిమ్మకాయల ధర రూ.400 నుంచి రూ.600 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	47	దోస	11
వంకాయ	30	సొర	10
బెండ	19	పొట్ల	14
మిర్చి	20	పెద్ద చిక్కుళ్ళు	35
కాకర	18	చామ	28
బీర	22	బీట్‌రూట్	25
క్యాబేజి	20	కీర	20
క్యారెట్	43	ఫ్రెంచిబీన్స్	56
దొండ	24	క్యాప్సికం	45
బంగాళదుంప	15	అల్లం	68
ఉల్లిపాయలు	24		
గోరుచిక్కుళ్లు	23		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

30.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ

ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో

ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్

ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్

ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్

ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

స్వగృహానికి గ్రహణం


నరసరావుపేటలో ఆగిపోయిన రాజీవ్ స్వగృహ నిర్మాణాలు

తిన్నా తినకపోయినా చిన్న గూడులో పడుంటే అదే పది వేలని బడుగు జీవులంతా భావిస్తారు. వారి సొంతింటి ఆశల్ని, కలల్ని సాకారం చేస్తూ వై.ఎస్. రాజీవ్ స్వగృహ పేరిట నామమాత్రం ధరలకే సింగిల్, డబుల్ బెడ్ రూమ్‌ల ఫ్లాట్ల నిర్మాణాల్ని పలుచోట్ల ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వక్రబుద్ధితో నిర్మాణాలకు గండికొట్టింది. ఇళ్లు పూర్తయితే ఎక్కడ వై.ఎస్.కు పేరు వస్తుందోననే అర్ధంతరంగా ఆపేసింది. అటు ఇల్లు దక్కగా, ఇటు డిపాజిట్లు తిరిగిరాక పలువురు గూడులేని పక్షులుగా మారారు.

- రాజీవ్ స్వగృహను పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం
- పథకంపై శీతకన్ను
- నరసరావుపేటలో నిరుపయోగంగా ఉన్న రూ.20కోట్ల నిర్మాణాలు
- దివంగత వైఎస్సార్ ఆశయానికి తూట్లు

నరసరావుపేట : అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరా గెలిచాక పేదోడి సొంత ఇంటి కలను కూడా కల్ల చేస్తున్నారు. నరసరావుపేట అభివృద్ధే తన ధ్యేయంగా చెప్పుకుంటూ నియోజకవర్గంపై పెత్తనం చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కూడా పేదల ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోవడం లేదు. అర్ధంతరంగా నిల్చిపోయిన రాజీవ్ స్వగ్రహ నిర్మాణాల్ని పూర్తి చేయించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. దిగువ మధ్య తరగతి వర్గీయులు, పేదల కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేపట్టిన రాజీవ్ స్వగృహ నిర్మాణ పథకంపై ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం శీతకన్ను వేసింది. అసలు కార్పొరేషన్‌ను రద్దుచేసి ఇప్పుడు టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టిట్‌కో) ఏర్పాటు చేసి దాని ఆధీనంలోకి ఆగిపోయిన రాజీవ్ గృహ నిర్మాణాల్ని తీసుకొచ్చింది.

14వేల మంది దరఖాస్తు

జిల్లావ్యాప్తంగా 14వేలు మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నరసరావుపేట నుంచి 1192 దరఖాస్తులు అందాయి. వీరిలో 252 మందిని అధికారులు ఎంపిక చేశారు. అపార్టుమెంట్ టైప్‌లో 287 సింగిల్ బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్‌ల ఫ్లాట్ల నిర్మాణం కోసం లింగంగుంట్ల కాలనీలోని ఎన్‌ఎస్పీ పీడబ్ల్యూయూడీకి చెందిన 4.5 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. ఇందులో నిర్మాణాలకు 2008లో వైఎస్సార్ శంకుస్థాపన చేశారు. సింగిల్ బెడ్‌రూమ్ రూ.7.9 లక్షలు, డబుల్ బెడ్‌రూమ్ రూ.11లక్షలుగా రేటు నిర్ధారించి దరఖాస్తుదారుల నుంచి డిపాజిట్లను సేకరించారు. రూ.18.5కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌సీసీ) చేపట్టింది. ఐదు అంతస్తులుగా నిర్మాణాలను పూర్తి చేసింది. ఇంటీరియల్ పనులతో పాటు ప్రహరీ, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది.

కన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ. 2 కోట్ల బకాయి

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి నిర్మాణం పూర్తిచేసిన ఎన్‌సీసీ సంస్థకు సుమారు రూ.2కోట్లు నిధులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. వాటిని విడుదల చేయక పోవడంతో ఆ సంస్థ అర్ధంతరంగా నిర్మాణాల్ని వదిలేసి వెళ్లింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోకపోవటంతో నూతన నిర్మాణాలు కాస్త శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. చుట్టూ ముళ్ల పొదలు పెరిగి అడవిని తలపిస్తోంది. రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.

ఇల్లు కట్టాలంటే పాట్లు తప్పదు

పెరిగిన మెటీరియల్, కూలీల ధరలతో నరసరావుపేటలో ఓ మధ్యతరగతి వ్యక్తి స్థలం కొని దానిలో ఇల్లు నిర్మించుకోవాలంటే రూ.40లక్షల దాకా అవుతుంది. ప్రైవేటు బిల్డర్లు నిర్మించిన అపార్టుమెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు సమకూర్చుకోవాలన్నా రూ.30లక్షలకు తక్కువలేదు. అటు ప్రభుత్వం ఇళ్లు అందక, ఇటు అద్దెలు భరించలేక డిపాజిట్‌దారులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి నిర్మాణాలను పూర్తిచేసి పంపిణీ చేయాలని వారు కోరుతున్నారు.

పోలీసు క్వార్టర్ల కేటాయింపు ఆశలు గల్లంతు

ఎన్‌ఎస్పీ స్థలంలో జిల్లా రూరల్ పోలీసు కార్యాలయంతో పాటు అధికారులు, సిబ్బందికి క్వార్టర్లుగా ఈ రాజీవ్ స్వగృహ నిర్మాణాలను నివాసాలుగా కేటాయించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, రాజకీయ కారణాలతో అసలు నరసరావుపేటలో జిల్లా రూరల్ పోలీసు కార్యాలయమే ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వంతోపాటు అధికారులు కూడా ముందుకురాకపోవటంతో ఆ ఆశలు గల్లంతయ్యాయి.

పీజీ ఈసెట్ సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం


సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఖరారు పత్రాన్ని అందజేస్తున్న ఏఎన్‌యూ, ఏయూ వీసీలు రాజేంద్రప్రసాద్, జి. నాగేశ్వరరావు

ఏఎన్‌యూ : రాష్ట్రవ్యాప్తంగా ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న పీజీ ఈసెట్‌లో భాగంగా స్పెషల్ కేటగిరీ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ఆదివారం ఏఎన్‌యూ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సెంటర్లో ప్రారంభమైంది. ప్రక్రియను సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. రామచంద్రన్ పర్యవేక్షించారు. వీసీ ఆచార్య ఎ. రాజేంద్రప్రసాద్, ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావులు ఆదివారం కౌన్సెలింగ్ సెంటర్‌ను సందర్శించారు. పీజీ ఈసెట్ ర్యాంకర్లు డి. అఖిల, డి. నాగహరీష్, టి. మధుసూదన్‌రెడ్డిలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఖరారు పత్రాల్ని అందజేశారు. సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు పీజీ ఈసెట్ జనరల్ కేటగిరీ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నామని కౌన్సెలింగ్ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి. రామచంద్రన్ తెలిపారు.

మృగాడి చేతిలో అబల బలి

లుంగీతో గొంతు బిగించి దారుణంగా హత్య చేతిన భర్త

వేజండ్ల (చేబ్రోలు) : కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను లుంగీతో గొంతు బిగించి భర్త హత్య చేసిన సంఘటన ఆదివారం చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన ఆర్ధరి మరియమ్మ(30), నరసింహలు దంపతులు. పొలాల్లో ఎలుకలు పట్టుకొని, పొలం పనులు చేసుకొని జీవిస్తున్నారు. నరసింహకు మానసిక స్థితి సరిగా లేదు. పైగా భార్య మరియమ్మ మీద అనుమానం కూడా ఉంది. మద్యం మత్తులో ఆదివారం బొమ్మగుంట డొంక సమీపంలోని పొలం వద్ద నరసింహ భార్యను లుంగీతో గొంతు బిగించి హత్య చేశాడు. అనంతరం స్థానిక వీఆర్వో కె.ప్రసాద్ వద్ద లొంగిపోయాడు. సంఘటనాస్థలాన్ని అడిషనల్ ఎస్పీ కె.సుబ్బారాయుడు, సౌత్ జోన్ డీఎస్పీ బి.శ్రీనివాసరావు, సీఐ జి.రవికుమార్, ఎస్‌ఐ వి.బాబూరావులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


భర్త చేతిలో హత్యకు గురైన భార్య మరియమ్మ మృతదేహం

భార్యను వేధిస్తున్న వీఆర్వోపై కేసు నమోదు

నరసరావుపేట టౌన్ : అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న వీఆర్వోతో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్‌ఐ హసన్ ఆదివారం తెలిపారు. క్రిస్టియన్ పాలేనికి చెందిన మమతకు, నాదెండ్ల మండలం ఇర్లపాడుకు చెందిన చెన్నయ్యతో 2008 సంవత్సరంలో వివాహమైంది. తండ్రి మృతి చెందడంతో వీఆర్వోగా ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలని అతనితో పాటు కుటుంబ సభ్యులు మమతను వేధిస్తున్నారు. పైగా సంతానం కూడా లేకపోవడంతో మరో వివాహం చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో చెన్నయ్యతో పాటు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

నరసరావుపేట టౌన్ : రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... చిలకలూరిపేట రోడ్డు బాబాపేట ఓవర్ బ్రిడ్జ్ కింద భాగంలో రైలు పట్టాలపై సుమారు 35 సంవత్సరాల వ్యక్తి మృతి చెంది ఉన్నాడన్న సమాచారం మేరకు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యా లేక ప్రమాదవశాత్తు మృతి అన్నది విచారణలో తేలాల్సి ఉందని ఎస్‌ఐ తెలిపారు. మృతుడి సంబంధీకులు తమను సంప్రదించాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

నూజెండ్ల : మండలంలోని రాముడిపాలెం గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. వినుకొండ పట్టణానికి చెందిన ఏడుగురు, ప్రకాశం జిల్లా దర్శి మండలం గంగారంలో బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో రాముడి పాలెం వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ ఖైరున్(35) అక్కడికక్కడే మృతి చెందగా, ఎస్‌కే.రఫీ, కాదియాబీ, కసిద్ది, మహబూబ్ సుభానీ, దరియా హుస్సేన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 వాహన సిబ్బంది క్షతగాత్రుల్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రావెల (తాడికొండ రూరల్) : విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం తాడికొండ మండలం రావెల గ్రామంలో చోటు చేసుకుంది. వినాయక నిమజ్జనం అనంతరం పందిరి ఊడదీస్తుండగా గ్రామానికి చెందిన యామర్తి అభినందనరావు (40)కు విద్యుత్ షాక్ కొట్టి అక్కడికక్కడే మరణించాడు. పైపు కరెంటు తీగెలకు తగలడంతో నేరుగా విద్యుత్ షాక్ తగిలినట్లు సమాచారం. మృతుడికి ఇద్దరు పిల్లలు, భార్యా ఉన్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తాడికొండ పోలీసులు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

గుంటూరు రూరల్ : ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలోని బంగారు గొలుసును దుండగులు అపహరించిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని నగరాలు ప్రాంతానికి చెందిన ద్వారకానగర్ 6వ లైనులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ద్వారకానగర్‌కు చెందిన నూకల అనిత ఆదివారం సాయంత్రం బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ ద్వారకానగర్ వద్ద మెయిన్ రోడ్డుపై ఆటో దిగింది. నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇద్దరు వ్యక్తులు ఫాలో అయ్యారు. నాలుగో లైను చివరకు వెళుతుండగా ఒక్కసారిగా దూసుకు వచ్చి బంగారు నానుతాడు, నల్లపూసల తాడును లాక్కొని వెళ్లారు. ఈ సంఘటనలో రోడ్డుపై పడిపోయిన ఆమె తేరుకునే లోగా దుండగులు పరారవ్వడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

ఆర్థిక ఇబ్బందులతో వృద్ధురాలి ఆత్మహత్య

తెనాలి రూరల్ : ఆర్థిక ఇబ్బందులతో వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి మండలంలోని పెదరావూరులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన యలమంచిలి విజయకుమారి(60) భర్త, ఇద్దరు కుమారులు మృతి చెందడంతో ఒంటరిగా నివసిస్తోంది. ప్రైవేటు చీటీలు నిర్వహిస్తుండేది. గతంలో ఇళ్లు కట్టిన సందర్భంలో కొంత మేర అప్పులయ్యాయి. ఈ నేపథ్యంలో తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ అక్క కుమారుడికి ఫోనులో చెప్పి పురుగుల మందు తాగింది. బంధువులు వచ్చి ఆమెను విజయవాడలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు


వ్యవసాయ విభాగంలో బండలాగుతున్న గిత్తలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రావెల, కమిటీ సభ్యులు

- నాలుగు పళ్ల విభాగంలో సత్తా చాటిన కృష్ణా జిల్లా దాలిపర్రు గిత్తలు
- ఆరు పళ్ల విభాగంలో ప్రథమ స్థానంలో గుంటూరు జిల్లా నవులూరు గిత్తలు

ప్రత్తిపాడు : ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. వందలాది మంది ప్రజల సమక్షంలో ఉత్సాహభరితంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి. కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు మూడు రోజులుగా జరుగుతుండగా, ఆదివారం ఉదయం ఆరుపళ్ల విభాగంలో, సాయంత్రం వ్యవసాయ విభాగంలో పోటీలు జరిగాయి. గుంటూరు, కృష్ణా, కర్నూలు, కడప, ప్రకాశం, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట, జిల్లాల నుంచి వచ్చిన 26 ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొన్నాయి.

విజేతలు వీరే..

నాలుగు పళ్ల విభాగం : శనివారం నాలుగు పళ్ల విభాగంలో విజేతలుగా నిలిచిన వారి వివరాలను కమిటీ సభ్యులు ఆదివారం ప్రకటించారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామానికి చెందిన బొందలపాటి కోటేశ్వరరావు గిత్తలు 4,405 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం శింగనామపల్లె గ్రామానికి చెందిన సదా ఆంజనేయులుగౌడ్ గిత్తలు 4,229 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టికుంట భార్గవ చౌదరి గిత్తలు 4,114 అడుగులు లాగి తృతీయ స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. కడప జిల్లా రాజుపాలెం మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన మార్రెళ్ల మోక్షారెడ్డి గిత్తలు 4,104 అడుగులు లాగి నాలుగ్వ స్థానం, కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ గిత్తలు 4,015 అడుగులు లాగి ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.


ఆరుపళ్ల విభాగంలో..

ఆదివారం జరిగిన ఆరుపళ్ల విభాగంలో వివిధ జిల్లాలకు చెందిన పదకొండు జతల గిత్తలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు గిత్తలు 4,059 అడుగులు లాగి ప్రథమ స్థానం, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ గ్రామానికి చెందిన సుంకి సురేందర్‌రెడ్డి (డీఎస్పీ) గిత్తలు 3,968 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన మేకా కృష్ణమోహన్ (ఒక గిత్త), కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన వేమూరి మౌర్యచంద్ర (ఒక గిత్త)ల జోడి 3,440 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా పర్చూరు మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన చింతలపూడి రామారావుకి చెందిన గిత్తలు 3,372 అడుగుల లాగి నాల్గవ స్థానం, గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం పెట్రువారిపాలెం గ్రామానికి చెందిన మోజాల వెంకటదుర్గారావు గిత్తలు 3,300 అడుగులు లాగి ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

బహుమతుల ప్రదానం

శుక్రవారం జరిగిన రెండు పళ్ల విభాగంలో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం ఎమ్మెల్యే రావెల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు భాగ్యారావు, కమిటీ సభ్యులు, నిమ్మగడ్డ వారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కాకాని సురేష్, పమిడి అంజయ్యచౌదరి, టీడీపీ మండలాధ్యక్షుడు గింజుపల్లి శివరాంప్రసాద్, గింజుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు 108 స్వర్ణ పుష్పాలు



ఆలయ ఏఈవో ఆనంద్‌కుమార్‌కు స్వర్ణ పుష్పాలను అందజేస్తున్న దాతలు (ఇన్‌సెట్‌లో) స్వర్ణ పుష్పాలు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు కర్నూలు జిల్లా బేతంచర్లకు చెందిన దంపతులు 108 స్వర్ణ పుష్పాలను విరాళంగా అందజేశారు. అమ్మవారి దర్శనానికి ఆదివారం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన గుండా వెంకటరమణ దంపతులు ఆలయ ఏఈవో ఆనంద్‌కుమార్‌ను కలిసి స్వర్ణ పుష్పాలను అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

దుర్గమ్మ సేవలో మంత్రి పరిటాల సునీత


పరిటాల సునీతకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : రాష్ట్ర మంత్రి పరిటాల సునీత ఆదివారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అక్టోబర్ 1న తన కుమారుడు శ్రీరామ్ వివాహం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి పరిటాల సునీత అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రి పరిటాల సునీతకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

సామాజిక న్యాయ సాధనకు కొత్త రాజకీయ పార్టీ

ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్


మాట్లాడుతున్న ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్) : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపుతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ వెల్లడించారు. నక్కల రోడ్డులోని హోటల్ అజంతాలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి వెనుకబడిన వారు ప్రజాప్రతినిధులు అయ్యేలా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి మాట్లాడుతూ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో త్వరలో కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు చెప్పారు. సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామాచార్యులు, మహిళా అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి, యూత్ రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన చవితి ఉత్సవాలు


పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ అర్చకులు, ట్రస్టు బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం ఉదయం దేవస్థాన యాగశాలలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శంకర శాండిల్య, ట్రస్టు బోర్డు సభ్యులు కె.సూర్యలత, ఐ.పెంచలయ్య, సీహెచ్ సాంబసుశీల తదితరులు పాల్గొన్నారు.

మహాకాయ.. వరప్రదాయ


ప్రసన్నవదనంతో గణపతి


గణనాధుడి దర్శనానికి బారులుతీరిన భక్తులు

వేడుకగా ప్రత్యేక పూజలు

పోటెత్తిన భక్తులు

విజయవాడ కల్చరల్ : జింఖానా మైదానంలో డూండీ గణేష్ సేవా సమితి నిర్మించిన 72 అడుగుల భారీ వినాయకుడి విగ్రహానికి ఆదివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. గణనాధుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 8 గంటలకు పరాశరం పట్టాభిరామాచార్యులు నిర్వహణలో ఆదిత్యాది నవగ్రహ హోమం జరిగింది. కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి అధ్యక్షుడు గడ్డం బాలవెంకట రవికుమార్, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం

భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. జింఖానా మైదానంలోకి పాదచారులను మాత్రమే అనుమతించారు. దీంతో పలుమార్లు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు

సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భారతీ రాఘవ నృత్య కేంద్రం నిర్వాహకురాలు అపర్ణ ప్రసాద్ నిర్వహణలో 40 మందికి పైగా చిన్నారులు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శి శింగంశెట్టి పెదబ్రహ్మం మాట్లాడుతూ 11 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, కళాకారులు తమ పేర్లను వేదిక వద్ద ఒక రోజు ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ వేదిక మీద సంగీతం, నాట్యం, లలిత గీతాలు, భక్తి గీతాలకు అవకాశం ఇస్తామని తెలిపారు. కళాకారులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందించారు.

ఖజానా ఆదాయానికి గండి

ప్రభుత్వానికీ ప్రజలకూ వారధిలా నిలబడి సేవలందించడం ప్రతీ ప్రభుత్వ అధికారి విధ్యుక్త ధర్మం. ప్రభుత్వ ఆదాయానికి తన వంతు సాయం పడటం కనీస బాధ్యత. కానీ.. గుంటూరు నగరపాలక సంస్థలో ఇంజినీరింగ్ శాఖలో పని చేస్తున్న ఓ ఇంజినీరింగ్‌శాఖ అధికారి లంచావతారమెత్తి కంచే చేను మేసిన విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నాడు. గతంలో అతనిపై ఆరోపణలు ఉన్నా ఎలాంటి చర్యలు లేకపోవడంతో తాజాగా మరో అక్రమంతో వెలుగులోకి వచ్చాడు.

– సాక్షి, గుంటూరు



బాలాజీనగర్‌లో వాటర్ పైపులైన్ ఏర్పాటు చేసే ప్రాంతం

- గుంటూరు నగర పాలక సంస్థలో వాటర్ పైపులైన్ అక్రమం
- అపార్ట్‌మెంట్ల వ్యవహారంలో ఓ ఇంజినీరింగ్‌శాఖ అధికారి చేతివాటం
- ప్రభుత్వానికి అందాల్సిన నిధులకు భారీగా గండి

గుంటూరు నగరంలో అపార్టుమెంట్ నిర్మాణాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో 30 శాతం నిధులు యజమానుల నుంచి వసూలు చేసి, మిగతా 70 శాతం నిధులు కార్పొరేషన్ సమకూర్చి రోడ్డు లేదా వాటర్ పైపులైన్ నిర్మాణాలు చేపడుతోంది. అయితే.. తాజాగా ఓ ఇంజినీరింగ్‌శాఖ అధికారి నగరంలోని ఓ ప్రాంతంలో పైపులైను నిర్మాణాలకు యజమానుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాడు. సదరు ఫైలును ఉన్నతాధికారులకు పంపాడు. దీనిపై కింది స్థాయి అధికారులు ఇంజినీరింగ్‌శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో ఆ ఫైల్ నిలిచిపోయింది. నగరపాలక సంస్థలో ఇలాంటివి నిత్యకృత్యంగా మారుతున్నాయి.

ఒప్పందం ఇదీ..

నగరంలోని రెడ్డిపాలెం సమీపంలోని బాలాజీ నగర్ 5వ లైనులో అపార్ట్‌మెంట్ నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు మంచినీటి పైపులైను ఏర్పాటు చేసేందుకు గాను 30 శాతం నిధులు ఇచ్చేందుకు అంగీకరించారు. నిర్మాణానికి మొత్తం రూ. 3.50 లక్షలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేయగా, అందులో యజమానులు రూ.1.05 లక్షలు నగరపాలక సంస్థకు నగదు చెల్లించారు. మిగతా రూ.2.45 లక్షలు నిధులు వెచ్చించి పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇది తెలిసిన పక్క లైనులోని భవన నిర్మాణ యజమానులు తాము కూడా మంచినీటి పైపులైను నిర్మాణం చేపట్టేందుకు 30 శాతం నిధులను కార్పొరేషన్‌కు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. అక్కడ 400 మీటర్ల మేర పైపులైను నిర్మాణం చేపట్టేందుకు రూ.4.95 లక్షలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. అందులో యజమానులు రూ.1.65 లక్షలు, కార్పొరేషన్ రూ.3.30 లక్షలు భరించాల్సి ఉంది. అయితే.. ఇంజినీరింగ్ విభాగంలోని ఓ అధికారి తన చేతివాటం ప్రదర్శించి, అక్కడి భవన నిర్మాణ యజమానులతో మిలాఖత్ అయ్యాడు. కార్పొరేషన్‌కు చెల్లించే డబ్బులో కొంతభాగం తనకు ఇస్తే పూర్తిగా కార్పొరేషన్ నిధులతో పైపులైను నిర్మించేలా చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.

బయటపడిందిలా...

ముందుగా ఓ ప్రజాప్రతినిధి ద్వారా లెటర్ తీసుకుని కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని తానే భూయజమానులకు సలహా ఇచ్చాడు. ఆ వంకతో పూర్తిగా కార్పొరేషన్ నిధులతో మంచినీటి పైపులైను నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాడు. ఉన్నతాధికారులకు పంపించాడు. అదే విభాగంలోని కొందరు అధికారులు జరిగిన అక్రమాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో సదరు ఇంజినీరింగ్ అధికారి చేతివాటం బయటపడింది. దీంతో ఉన్నతాధికారులు సదరు ప్రతిపాదనను పక్కన పడేశారు. గతంలో కూడా అదే అధికారి ఉపయోగంలోకి రాని రిజర్వాయర్‌కు ఐదుగురు సిబ్బంది అవసరం అంటూ ప్రతిపాదనలు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఇంజినీరింగ్‌శాఖలో పలువురు అధికారులు అవినీతికి పాల్పడటమే కాక, ప్రభుత్వ ఆదాయానికీ గండికొడుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోతే అధికారుల ధనదాహానికి అడ్డుకట్ట పడే పరిస్థితి లేదు.

విచారణ జరుపుతున్నాం..



బాలాజీనగర్–5వ లైన్‌లో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి అయ్యే ఖర్చులో స్థానికులు 30 శాతం చెల్లించారు. మిగతా 70 శాతం నిధులు కార్పొరేషన్ మంజూరు చేస్తుంది. పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అదే ప్రాంతంలోని మరో వీధిలో పైప్‌లైన్ నిర్మాణానికి కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. దానిపై విచారణ చేపడుతున్నాం. – మరియన్న, ఎస్‌ఈ, జీఎంసీ

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన ముస్లింలతో అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: రూరల్ మండలం తేలప్రోలుకు చెందిన 150 మంది టీడీపీ నాయకులు ఆదివారం వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, తేలప్రోలు ఎంపీటీసీ సభ్యుడు షేక్ బాషా సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ శివకుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తేలప్రోలుకు చెందిన మహబూబ్ జానీఖాన్ మిత్ర బృందం పార్టీలో చేరింది. తొలుత నాయకులు పట్టణంలోని రజకచెరువు నుంచి తేలప్రోలు వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు నాగుమోతు శివనాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు రఫీయుద్దీన్, మాజీ సర్పంచ్ షేక్ బాబర్, పార్టీ తెనాలి పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, టెక్స్ బాల, పిడపర్తి కిరణ్‌కుమార్ (ఎంపీటీసీ), కఠెవరం సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, బొమ్ము నాగిరెడ్డి, నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, గొరికపూడి జోషిబాబు, కాకి దేవసహాయం, తట్టుకూళ్ల అశోక్‌యాదవ్, అడుసుమల్లి శ్రీనివాస్, అత్తోట చంటి తదితరులు పాల్గొన్నారు.

గురువులు లేని గురుకులాలు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్రంలోని గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయులు లేక వెలవెలబోతున్నాయని నగారా భేరి గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కె.పాండునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండేళ్లుగా గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయులను నియమించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి చదువు కోసం పట్టణాలకు వస్తున్న గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. సంక్షేమ వసతి గృహాలను మూసివేయవడం దారుణమన్నారు. గిరిజన విద్యార్థులకు కనీస విద్య అందించలేని ప్రభుత్వం గిరిజనులకు ఎంతో మేలు చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



బాలికల కబడ్డీలో తలపడుతున్న ఏపీ, కర్నాటక జట్లు

నరసరావుపేట ఈస్ట్: క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని పలువురు వక్తలు సూచించారు. విద్యాభారతీ– అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ (సరస్వతీ శిశుమందిర్) ఆధ్వర్యంలో ఆదివారం సాయి తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో దక్షిణ మధ్య క్షేత్ర ఖేల్ ఖుద్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల్లో మన రాష్ట్రంతో పాటు కర్నాటక, తెలంగాణకు చెందిన సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, యోగా, చదరంగం, క్యారమ్స్ తదితర పోటీల్లో పాల్గొన్నారు. సంస్థాన్ క్షత్ర సంఘటన మంత్రి లింగం సుధాకరరెడ్డి, సాయి తిరుమల ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ నలబోతు వెంకటరావు, కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య, ఏపీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఊర భాస్కరరావు, శిశుమందిర్ అధ్యక్షుడు వేల్చూరి లక్ష్మీకాంతారావు, సంచాలకుల సమితి అధ్యక్షుడు మిరియాల నాగప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.



ఖోఖోలో తలపడుతున్న ఏపీ, కర్నాటక జట్లు

హైపర్ టెన్షన్‌పై అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు మెడికల్: కిడ్నీలు పాడయ్యే కారణాల్లో మొదటిది మధుమేహం కాగా రెండోది హైపర్ టెన్షనేని జీజీహెచ్ నెఫ్రాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గొంది శివరామకృష్ణ అన్నారు. ఆస్పత్రిలోని శుశ్రుత హాలులో ఆదివారం నిర్వహించిన జనరల్ మెడిసిన్ వైద్య విభాగం జోనల్ నిరంతర వైద్య విద్య కార్యక్రమం (సి.ఎం.ఇ)లో ఆయన మాట్లాడారు. ఎక్కువమంది తమకు రక్తపోటు ఉన్నట్లు గుర్తించలేకపోతున్నారన్నారు. గుర్తించేలోపే కొన్నిసార్లు కిడ్నీలు పాడయ్యే స్థితికి చేరుకుంటున్నాయన్నారు. కుటుంబంలో ఎవరికైనా అధిక రక్తపోటు ఉంటే కుటుంబ సభ్యులంతా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని సూచించారు. ప్రతిరోజూ కొంతసేపు నడవాలన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ రక్తపోటు పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. అనంతరం పలువురు డాక్టర్లు మాట్లాడారు.

గాంధీ విగ్రహం ధ్వంసానికి యత్నం

శావల్యాపురం : మండలంలోని పోట్లూరు జెడ్పీ పాఠశాలలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు స్వల్పంగా ధ్వంసం చేశారు. దీనిపై సోమవారం ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామంలోని జెడ్పీ పాఠశాల ప్రధాన ద్వారం తాళాలను పగులగొట్టి ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు తీవ్రంగా యత్నించారు. విగ్రహం చెయ్యి పగులగొట్టారు. ముక్కు పాక్షికంగా దెబ్బతింది. సోమవారం ప్రిన్సిపాల్ విజయభాస్కర్ ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు వినుకొండ రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై గల్లా సుబ్బారావు, సిబ్బంది వచ్చి విగ్రహాన్ని పరిశీలించారు. ధ్వంసానికి పాల్పడిన వారిని పట్టుకుంటామన్నారు. విగ్రహం ధ్వంసం విషయమై రూరల్ ఎస్పీ అప్పలనాయుడు సీరియస్‌గా స్పందించడంతో పోలీసులు వేగంగా విచారణ ప్రారంభించారు.

స్వల్పంగా దెబ్బతిన్న గాంధీ విగ్రహం (ఇన్‌సెట్‌లో) చేయి విరిగిన దృశ్యం..





జె. లక్ష్మీప్రసన్న, మార్కెట్ ఏరియా, తెనాలి



ప్రసన్న కుమార్, చెరుకుపల్లి



శ్రీసూర్యప్రకాష్, అచ్చంపేట (పోస్టు) (మం), గుంటూరు జిల్లా



పి. భాస్కర్‌రెడ్డి, ఐపీడీ నగర్, గుంటూరు



కె. టీను, అమరావతి రోడ్డు, గుంటూరు



వంశీ మణికంఠ, విద్యాధరపురం



బి. గాయత్రి, ధన, కోటమ్మతల్లపల్లి, మాచర్ల మండలం



ఎం. వెంకటరమణ, జ్యోతి, నరసరావుపేట





ఎన్. ఆషా, కొప్పర్రు, పెదనందిపాడు మండలం

గణమైన జ్ఞా





ఎన్. శ్రీకాంత్, కంకటపాలెం, బాపట్ల మండలం. గుంటూరు జిల్లా

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.



కృష్ణకుమారి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా



వి. మల్లేశ్వరి, బాలసాయి ఫణీంద్రరెడ్డి, పోలిరెడ్డి, చెరుకుపల్లి



కె. నాగదివ్య, దుర్గాజగదీశ్వరవరప్రసాద్, వెంకటనిశ్చయ్‌కుమార్, మాచర్ల



గణేష్, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల మండలం



ఎం. మణికంఠ, కండ్లగుంట, నకరికల్లు మండలం



శ్రీలక్ష్మి, రేపల్లె పోస్టు, గుంటూరు జిల్లా

వినాయకచవితిని పురస్కరించుకుని 'కార్పొరేట్ వెంచర్స్' ఆధ్వర్యంలో 'సాక్షి' తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ తలపెట్టిన మంచి ఆలోచనను ప్రతి ఒక్కరూ ఆహ్వానించారు. 'సాక్షి' వాట్సప్‌కు విరివిగా ఫొటోలు పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినాయకచవితి నాడు మట్టి విగ్రహానికి పూజలు చేసి వాటితోనే సెల్ఫీలు దిగి పంపారు. పర్యావరణం ప్రగతికి మార్గమంటూ 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.. - సాక్షి, గుంటూరు







శ్యామ్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా



ఎస్. రేణుశ్రీతన్మయి, వసంతరాయపురం, గుంటూరు



చరిత, యనమలకుదురు

← ఎం. ధాన్యసంహిత, పెదరావూరు, తెనాలి మండలం



జి. భరత్, మార్కండేయనగర్, చిలకలూరిపేట



నవ్య, ఎన్‌జీవో కాలనీ, గుంటూరు



ధీరజ్ నాయక్, విజయవాడ



ఎన్. వెంకటమానస, పొతూరు, నరసరావుపేట, గుంటూరు జిల్లా



సీహెచ్ అనూరాధ, వినుకొండ



సందీప్, పెనుమాక, తాడేపల్లి మండలం

EDUCATION



■సెప్టెంబరు 3న జరిగే ఒకే సం॥/2 1/2 సం॥ల లో B.Sc, B.Com, B.Tech, MBA, D.Ed (16-18), ఇంటర్, Xలను పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17లోగా సంప్ర॥ 93464 46079 [G-597457]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. last date: 15-09-2017. కోర్సులు: Health Assistant, DMLT, DRGA, DANS Genious కాలేజీ, గుంటూరు✆9110352405 [G-617268]

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597461]

■తక్కువ ఖర్చుతో డైరెక్ట్ 10th, ఇంటర్ (సింగిల్ సిట్టింగ్) BA,B.Com,B.Sc,MA,M.Com, M.Sc, MBA డిప్లొమాఅన్ని మెడికల్‌కోర్సులు అన్ని గవర్నమెంట్‌జాబ్‌లకు ఉపయోగపడును. 9248884883 [G-617322]

TRAINING

■BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L pkg. Last 2 Seats. Ph 9642197334. [HA-3008]

REALESTATE



■అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617318]

■CHపేట-నరసరావుపేటరోడ్డులో గోవిందపురం వద్ద గుడి, బడి ఇళ్ళ మధ్యన, తక్షణం ఇళ్ళు కట్టుకోగలిగిన ప్లాట్లు కలవు✆8885100666, 9391772345 [G-617320]

FLAT FOR SALE

■రూ.17లక్షలకేరాజధాని పరిధి గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. ✆9110371855 [G-597347]

HOUSE FOR SALE

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

PLOT FOR SALE

■ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా, వినుకొండ మునిసిపాలిటీలో గవర్నమెంట్ వారు నిర్ణయించినధరలకే. కేవలం చ.గ. రూ.999 మాత్రమే. త్వరపడండి. ✆7981213624 [G-617302]

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వారి GMC అప్రూవల్ ప్లాట్స్ 6 కి.మీ లోపు పూర్తి వాస్తుపరంగా 150, 200 చ॥గ॥ ఒక నెల కాలవ్యవధిలోపు పాత రేట్లకే అమ్మబడును. ✆ 93948 33394 [G-991]

RENT/ LEASE

■ New 3BHK flat No: 402 in Vaibhav Residency park road SVN Colony.Guntur for rent /lease Ph: 9293408520, 9866436860 [C-860761]

SERVICES



BUSINESS OFFER

■పేపర్‌ప్లేట్స్ తయారీరంగంలోఅభివృద్ధి చెందుతున్న మా కంపెనీ నందు పెట్టుబడులు పెట్టుటకు స్లీపింగ్ పార్ట్‌నర్స్ కావలెను. బైబ్యాక్ సౌకర్యంకలదు✆7901449773,9963195545 [G-597412]

■7సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడిపెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం అగ్రిమెంట్ కలదు. సం॥98499 89951 [G-597441]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597452]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617307]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 9908818688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE



■బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

WANTED



■DTP/గ్రాఫిక్ డిజైనర్స్ కావలెను. ఇంటర్/డిగ్రీ, ఇల్లు స్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, తెలుగు యాపిల్ కీ బోర్డుపై అనుభవం. సం॥ ఇండస్ కమ్యూనికేషన్స్, 5/1, అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 98499 83695 [G-984]

■Wanted Gym Trainer (Male/Female), Receptionist for Smart Life Gym, Main Road, Brundavan Gardens, Guntur. Cont: 98492 50250 [G-149]

■10th, ఇంటర్, డిగ్రీ,BTech చదివి ఖాళీగా ఉంటున్నవారికిఆఫీసులు,షోరూమ్‌లు,షాపింగ్ మాల్స్,LTDకంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్‌కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్✆9502620535 [G-597392]

■ఎటువంటి పెట్టుబడి లేకుండా నెలకు 10వేలు సంపాదించే అవకాశం. ప్రముఖ విద్యాసంస్థనందు PROలు జిల్లా వ్యాప్తంగా కావలెను. ✆9063163888 [G-597429]

■Wanted Teachers (F) for UKG classes, Drawing Teacher. The Childrens School, Sangadigunta, Guntur. Cont : ✆7032900575 [G-597433]

■మా నూతన శాఖలో 36(స్త్రీ/పు) ఉద్యోగాలు జీ:9500/-+బోనస్+ఫ్రీ రూమ్. అః10-డిగ్రీ(పాస్/ఫె) 32సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 90147 67709 [G-12276]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్రః94907 89174, 91332 95777 [G-597439]

■గుంటూరు అమరావతిరోడ్‌లోనిప్రముఖ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ బ్యూటీషియన్స్ & లేడి టైలర్స్ కావలెను✆8142977774,8142977768 [G-617310]

■Wanted Music Teacher (Full time/Part time) in English medium school near Mangalagiri. Attractive salary. ✆9866157690, 8498033031 [G-617264]

■ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు బ్యాంక్‌ఎండ్ అభ్యర్థులు కావలెను. జీతం : 8000/- ✆9246485998, 8099976998 [G-617267]

■గుంటూరులోని ప్రముఖ PSR డిజిటల్ నందు పనిచేయుటకు డిజైనర్, Office Boy (Male), లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంః 93979 73322, 98482 33854 [G-48]

■Wanted Girls aged 18-24Y to work as sales girls in UTTAM Jewellers. Q:10th-Degree. Fruit market, Main road, Guntur ✆97003 11201 [G-597437]

■హోమ్‌క్లీనింగ్ సర్వీస్ నందు పనిచేయుటకు 18-25సం.లోగల యువకులు కావలెను. జీతం: 6500/-OT కలదు. అ:10th ఆపై. లోకల్ వారికి ప్రాధాన్యత ✆8328164530,9492308562 [G-597460]

■Urgently required experienced marketing executive for software development company.Good Salary + petrol + insentives ✆0863-2232277, 7989565851 [G-597463]

■ప్రముఖ టెలికాం కంపెనీలో పనిచేయుటకు లేడీటెలీకాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ/పు)కావలెను.అ:10th,జీ:7000-10000+ ఇన్సెంటివ్స్✆9948552979,9912532235 [G-617324]

■Wanted femele computer operator, ANM, GNM, Nursing Staff & male compondars. Cont: Kothapet, Guntur✆9515184772, 8185935783 [G-617272]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-617273]

■గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు B.Sc, GNM నర్సులు, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. 8099658999, 9640511072 [G-617275]

■26సం॥ అనుభవంతో 4000 రకాల ప్రొడక్ట్స్ కలిగిన కంపెనీకి పంచాయితీల వారీగా డీలర్స్ కావలెను. 70754 32466 [G-421]

■అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీసు & తెనాలి బ్రాంచి ఆఫీసు నందు టీమ్ లీడర్స్, బ్రాంచ్ ఇన్‌చార్జెస్‌గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. అర్హతః B.Tech/MBA, Ageః 25పైన. అరండల్‌పేట, 7వలైను, గుంటూరు. 96406 33359 [G-290]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ప్లాస్టిక్ పరిశ్రమ. మీ ఇంటి వద్దనే. నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్ల అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ ప్రై. - 97054 98444. [R-123]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. ✆ 70320 47644. [T-2264]

■ మంగళగిరి, గుంటూరులో 4 సంవత్సరాల అనుభవం 5'8", 10th చదివిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం. PF, ESI కలవు. సంప్ర॥ ✆ 94412 39336. [B-599194]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ గుంటూరు జిల్లా దాచేపల్లి ఏరియాలో ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో గార్డ్‌లుగా పనిచేయుటకు డ్రైవర్లు, కం॥ఆ॥ కావలెను. వ॥ 25-40లోపు. ✆ 83746 14105 [B-599196]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నర్సరావుపేటలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-591]

■ Hyd. లో 5 స్టార్ హోటల్స్ ఫీలిం ఫంక్షన్‌లో, క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 12,000-16,000/-. రూం+ మీల్స్ ఫ్రీ. సాత్విక (ఎ) ప్రైజెస్ రె॥బ॥, Sec. ఫోన్:8187842675, 7702136573. [H-691561]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పల్లెకు జ్వరమొచ్చింది

- ప్రబలుతున్న డెంగీ, మలేరియా, టైఫాయిడ్లు
- రోజూ 30 మందికి పైగా తెనాలిలోని జిల్లా వైద్యశాలకు వస్తున్న జ్వర పీడితులు
- రోగులతో నిండిపోతున్న వార్డులు
- జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్యులు



జ్వర పీడితులతో తెనాలి జిల్లా వైద్యశాలలోని ఎం.ఎం. వార్డు

తెనాలి అర్బన్ : జిల్లావ్యాప్తంగా విష జ్వరాలు ప్రబలుతున్నాయి. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్లతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తెనాలి జిల్లా వైద్యశాలకు రోజూ సగటున 30 మంది జ్వర పీడితులు చికిత్స నిమిత్తం వస్తున్నారంటే తీవ్రత ఏమేరకు ఉందో అర్థమవుతుంది.

పెరిగిన జ్వర పీడితులు

గత 20 రోజుల నుంచి జ్వర పీడితుల సంఖ్య పెరిగింది. ఎక్కువగా తెనాలి డివిజన్ పరిధిలోని తెనాలి, కొల్లిపర, కొల్లూరు, దుగ్గిరాల, వేమూరు, రేపల్లె, అమృతలూరు, చుండూరు తదితర మండలాల నుంచి వస్తున్నారు. వీరితో జిల్లా వైద్యశాలలోని వార్డులు నిండిపోతున్నాయి. ఈనెల మొదటి నుంచి చూస్తే 600 మంది పైగా జ్వర పీడితులు చికిత్స పొందారు. వీరిలో విషజ్వరాల బారిన పడిన వారు 110 మంది, మలేరియా బాధితులు 210 మంది, డెంగీ బాధితులు 55 మంది ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. విష జ్వరాలు, మలేరియా బాధితులకు జిల్లా వైద్యశాలలో చికిత్స అందిస్తుండగా, డెంగీ బాధితుల్ని మాత్రం ఇక్కడ ప్లేట్‌లెట్స్ ఎక్కించటం వంటి సదుపాయాలు లేకపోవటం వల్ల గుంటూరు పంపుతున్నారు. కొందరైతే గుంటూరు వెళ్లలేక తెనాలిలోనే ప్రైవేట్ వైద్యశాలల్ని ఆశ్రయిస్తున్నారు.

ప్రత్యేక వార్డు లేక రోగులు అవస్థలు

జ్వరాల సీజన్ ప్రారంభం కాగానే జిల్లా వైద్యశాల అధికారులు జ్వర పీడుతుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసేవారు. అయితే నూతనంగా డయాలిసిస్, ఎస్ఎన్‌సీయు, ఎన్‌టీఆర్ వైద్య సేవ వార్డుల్ని ఏర్పాటు చేయడంతో ఈ ఏడాది వీలు పడ లేదు. దీంతో మెడికల్ వార్డులోనే ఎయిడ్స్, క్యాన్సర్, టీబీ వంటి రోగులతో పాటు జ్వర పీడితుల్ని ఉంచుతున్నారు. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ ఎక్కువై జ్వరాలు త్వరగా తగ్గటం లేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ఈ సీజన్‌లో జ్వరాల బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం తెనాలి జిల్లా వైద్యశాలకు పెద్ద సంఖ్యలోనే వస్తున్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చి తాగితే కొంతమేర నియంత్రించవచ్చు. అలాగే వేడి ఆహారం తీసుకోవాలి. జ్వర లక్షణాలు కన్పించిన వెంటనే ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందాలి.

–డాక్టర్ హదస్సా,
ఫిజిషియన్, జిల్లా వైద్యశాల, తెనాలి

ఈపూరును సందర్శించిన మలేరియా శాఖ అధికారులు



దోమలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఈపూరు : మండల కేంద్రమైన ఈపూరులో విష జ్వరాలు విజృభించడంతో ఆదివారం మలేరియా సబ్ యూనిట్ అధికారి రమణమూర్తి సిబ్బందితో గ్రామాన్ని సందర్శించారు. తొలుత డెంగీ జ్వరంతో శనివారం మృతి చెందిన వెంకట శివమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతురాలి ఇంటికి సమీపంలో పారిశుద్ధ్య పరిస్థితుల్ని పరిశీలించారు. ఇళ్ల ముందు నీటి నిల్వలు ఉంచకూడదని, వాటిపై దోమలు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని హాని కలిగిస్తాయని తెలిపారు. యంత్రంతో వారానికి రెండు రోజులు ఫాగింగ్‌తో పాటు మురుగు కాలువలపై మందును చల్లిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సూపర్‌వైజర్ ఖలీల్, అసిస్టెంట్ అంకయ్య పాల్గొన్నారు.

విజృంభించిన విష జ్వరాలు

- టైఫాయిడ్, డెంగీ జ్వరాలతో రేమిడిచర్లలో పలువురికి అస్వస్థత
- కీళ్ల నొప్పులతో విలవిల



ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కఠారి పాపయ్య



విష జ్వరంతో మంచం పట్టిన బాలుడు



జ్వర బాధితుడు మాదాసు రత్తయ్య

బొల్లాపల్లి : టైఫాయిడ్, డెంగీ జ్వరాలతో మండలంలోని రేమిడిచర్ల గ్రామస్తులు వణికి పోతున్నారు. బాధితులు ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. గ్రామంలో గత పది రోజులుగా విష జ్వరాలు విజృంభించాయి. ఇంటికొకరు మంచం పట్టారు. చిన్న పిల్లలు, వృద్ధులు విలవిలలాడుతన్నారు. తొలుత జలుబు, దగ్గుతో ప్రారంభమై కీళ్లు, ఒళ్లు నొప్పులతో జ్వరం తీవ్రమవుతోంది. గ్రామంలో సుమారు రెండు నుంచి మూడు వందల మందికి విష జ్వరాలు, టైఫాయిడ్ సోకాయి. గ్రామానికి చెందిన కాసా శ్రీను డెంగీతో పది రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వ్యాధి తీవ్రం కావడంతో నర్సరావుపేట పట్టణంలోని ఓ ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన షేక్ సైదా సాహెబ్ కుటుంబ సభ్యులు నలుగురు విష జ్వరాల బారిన పడ్డారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు అటు వ్యవసాయ పనులకు వెళ్లలేక, ఇటు కుటుంబ జీవనం గడవక అవస్థలు పడుతున్నారు. స్థానిక ఏఎన్‌ఎం మందు బిళ్లలు పంపిణీ చేస్తున్నా ప్రయోజనం లేదు. వెంటనే శిబిరం నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మృతి చెందిన శివమ్మ

డెంగీతో మహిళ మృతి

ఈపూరు : డెంగీ జ్వరంతో మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ఈపూరులో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన వందనపు శివమ్మ(63)కు వారం రోజుల నుంచి తీవ్ర జ్వరం వస్తుండటంతో హైదరాబాద్‌లోని యశోద వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆమె బంధువులు తెలిపారు. మృతురాలికి భర్త, ముగ్గురు సంతానం ఉన్నారు.

మరో బాలిక మృతి

ఈపూరు చెందిన మరో బాలిక(9) డెంగీ లక్షణాలతో విజయవాడ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. గ్రామానికి చెందిన ఓ కుటుంబం నర్సరావుపేటలో నివాసం ఉంటోంది. గత పది రోజుల నుంచి బాలిక తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా అక్కడ నుంచి విజయవాడ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఏకదంతునికి రూ.5 లక్షలతో అలంకరణ



కనమర్లపూడి (శావల్యాపురం) : మండలంలోని కనమర్లపూడి గ్రామంలో నాయుడు యూత్, ముద్దా కొండలు ఆధ్వర్యంలో ప్రతిష్టించిన పార్వతీ తనయుడ్ని రూ. 5 లక్షల నోట్లతో ఆదివారం ప్రత్యేకంగా అలంకరించారు. మూడవ రోజు పూజల్లో భాగంగా స్వామిని రెండు వేలు, రూ.100 నోట్లతో అలంకరించినట్లు కమిటీ సభ్యులు ఎ. యోగయ్య, పుట్టా సురేష్, రాఘవులు, రామయ్య, బ్రహ్మయ్య తెలిపారు.

స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు చేపట్టాలి

గుంటూరు ఎడ్యుకేషన్ : జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్ని పదోన్నతులు ద్వారా భర్తీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ ఈనెల 29న నిర్వహించనున్న కౌన్సెలింగ్‌లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకూ పదోన్నతులు చేపట్టాలని ఏపీటీఎఫ్ (257) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. బసవ లింగారావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలోని అనేక ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. బోధన, సిలబస్ సక్రమంగా సాగకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. బదిలీల కౌన్సెలింగ్‌లో భాగంగా ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు రిలీవ్ అవ్వక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని 31 హెచ్‌ఎం పోస్టుల్ని పదోన్నతులు ద్వారా భర్తీ చేయనున్న విద్యాశాఖాధికారులు వాటితో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సైతం పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ కార్గో సేవలు



పాత గుంటూరు : జిల్లా ప్రజలకు ఆర్టీసీ కార్గో సేవల్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్.ఎం.జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. ఆదివారం బస్టాండ్‌లో కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు సర్వీసుల్ని ఆర్టీసీనే నడుపుతున్నందున డిపోలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. పార్సిల్స్ భద్రతకు నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం బస్సులలోనే రవాణా చేస్తున్నామని, పెద్ద కంపెనీల కోసం ప్రత్యేక వాహనాల్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఏజెన్సీ తీసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు 7331147265 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి వాణిశ్రీ , డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

రైలులో ప్రయాణిస్తున్న బాలుడికి రాయి తగిలి గాయాలు

గుంటూరు ఈస్ట్ : గుర్తు తెలియని ఆకతాయి రాయి విసరడంతో రైలులో ప్రయాణిస్తున్న బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుంటూరులోని వినోభానగర్‌కు చెందినషేక్ సైదా కుటుంబ సభ్యులతో కలసి రెండు రోజుల కిందట ఒంగోలు వెళ్లారు. ఆదివారం తిరిగి గుంటూరు వస్తూ రైలులో ప్రయాణిస్తున్నారు. రైలు ఆదివారం రాత్రి మణిపురం బ్రిడ్జి సమీపంలోకి రాగానే బయట నుంచి ఓ రాయి వేగంగా వచ్చి సైదా కుమారుడు 12 సంవత్సరాల ఖాజామొహుద్దీన్‌కు తగిలింది. తలకు తీవ్ర గాయమవ్వడంతో అతడ్ని జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు చికిత్స చేస్తున్నారు.

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | సోమవారం | ఆగస్టు | 28 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
2) నౌరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) డుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం నదులు
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుండ్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special

Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$\underline{24x + 27y = 102}$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలు దారుణం

విద్యా వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రభుదాసు



రేపల్లె రూరల్ : ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలు తీసుకురావడం దారుణమని విద్యా వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.ప్రభుదాసు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై మొదటి వారంలో విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ప్రజాభిప్రాయం కోసం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్–2017ను నిరసిస్తూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో ఆదివారం విద్యా వికాస వేదిక, యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా, నాలెడ్జ్ సెంటర్‌గా మార్చాలని చెబుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో కోతలు పెడుతోందన్నారు. ప్రతి పాఠశాలలో ల్యాబ్, లైబ్రేరీ, కంప్యూటర్ విద్య, ఉచిత ఇంటర్నెట్‌లు ఇప్పటికి అమలులోకి రాలేదన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేక మూత పడుతున్నాయని తెలిపారు. మరో వైపు కార్పొరేట్ పాఠశాలలకు అగ్రతాంబూలం ఇస్తూ యాక్టులు తెస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి మొత్తం కార్పొరేట్‌కు అప్పజెప్పే ప్రయత్నాల్లో భాగంగానే యాక్ట్ వచ్చినట్లు స్పష్టం అవుతోందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.సాయిప్రసాద్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ కన్వీనర్ ఎం.గౌస్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎల్.గోపి పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం తిరుగుబాటు తరహా ఉద్యమాలు



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో శంకరరావు

నగరంపాలెం(గుంటూరు) : బీసీలు రాజ్యాధికారం కోసం ప్రభుత్వాలపై తిరుగుబాటు తరహా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం పాత గుంటూరులోని ఓ ఫంక్షన్‌హాల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా చైనా, జపాన్, క్యూబా వంటి దేశాల్లో బడా పారిశ్రామికవేత్తల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రాజ్యాధికారం కోసం పీడిత, అణగారిన, బడుగు, బలహీన వర్గాలు తిరుగుబాటు ఉద్యమాలు చేసి సాధించుకున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు మాత్రం చట్టసభల్లో తగిన స్థానం కల్పించడం లేదన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, పదోన్నతుల్లో, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

త్వరలో బీసీల రాజకీయ పార్టీ

బీసీల నుంచి వస్తున్న ఒత్తిడికి అనుగుణంగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయటానికి త్వరలో నిర్ణయం తీసుకుంటున్నామని కృష్ణయ్య తెలిపారు. గ్రామస్థాయి నుంచి యువజన, మహిళా, విద్యార్థి, ఉద్యోగ కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సంఘాన్ని రాష్ట్రస్థాయిలో పటిష్టపరుస్తామన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్ యాదవ్, ఐజీ ఏసురత్నం ప్రసంగించారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశానికి హాజరైన 13 జిల్లాల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు సంఘ పటిష్టత, రాజకీయపార్టీ ఏర్పాటు ఆవశ్యకత, తదితర అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆల్‌మండ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మన అభిమతం.. సమాజ హితం కావాలి

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

ఆత్కూరు (గన్నవరం రూరల్) :

సమాజ హితం మన అభిమతం కావాలి, అందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయటం తమకెంతో ఇష్టమని చెప్పారు. పేదలకు వైద్యం అందుబాటులో లేదని, వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. పేదలకు సేవ చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. దాని కోసం 17 ఏళ్ల క్రితం ట్రస్ట్‌ను ప్రారంభించామని చెప్పారు. ఈ సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఉన్న సాంఘిక అసమానతలు, దారిద్ర్యం పారద్రోలేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజలు



మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వేదికపై గవర్నర్ నరసింహన్, మంత్రి కామినేని, కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు

కృషి చేయాలన్నారు. మన కోసం మాత్రమే కాక సమాజ హితం కోసం జీవించే విధంగా అందరూ ఉండాలని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో ఈ జీవనం భాగమని చెప్పారు. దేశమంటే మట్టికాదోయ్ మనుషులోయ్ అన్న గురజాడ మాటలను గుర్తు చేస్తూ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని వివరించారు. స్వర్ణభారత్ లాంటి ట్రస్ట్‌లు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో మరిన్ని ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ మాట్లాడుతూ పేదలకు వైద్య సౌకర్యాలు మెడికల్ క్యాంపుల ద్వారా అందుబాటులోకి రావటం హర్షించదగ్గదన్నారు. గ్రామీణ నేపథ్యం ఎక్కువగా ఉన్న ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఈ ట్రస్ట్‌ల వల్ల మేలు జరుగుతుందని చెప్పారు. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వటం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించటం గొప్ప విషయమని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రస్ట్ నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, కలెక్టర్ వి.లక్ష్మీకాంతం, నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు

ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనంగా వీడ్కోలు పలికారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కార్యక్రమాల్లో పాల్గొని చెన్నై వెళ్తున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనందబాబు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్, డీజీపీ నండూరి సాంబశివరావు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ నా రోల్ మోడల్

విద్యార్థులతో ఉపరాష్ట్రపతి ముఖాముఖి

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నా రోల్‌మోడల్ అని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెప్పారు. ఆదివారం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మెడికల్ క్యాంపు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కళాశాలల విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మీ విజయానికి ఫార్ములా ఏమిటి అని చరిత అనే విద్యార్థిని అడిగిన ప్రశ్నకు కష్టపడి పని చేయటం, క్రమశిక్షణ, అంకితభావం, నిజాయతీతో సేవ చేయటం అని చెప్పారు. వల్లభాయ్ పటేల్ తన రోల్ మోడల్ అని పేర్కొన్నారు. నిషిత అనే విద్యార్థిని సబ్జెక్టుల్లో విజ్ఞానం సంపాదించట ఎలా అని ప్రశ్నించగా పుస్తక పఠనం, వివిధ రంగాలలో రాణిస్తున్న వారి అనుభవాలు తెలుసుకోవటం, సమస్యల పట్ల అవగాహన పెంచుకోవటం మార్గమన్నారు. శివగాయత్రి అనే విద్యార్థిని అనుబంధాలు మరిచిపోతున్న ఈ రోజుల్లో మీ స్పందన ఏమిటని ప్రశ్నించగా ఉద్యోగం కోసం చదువుదామనే ఆలోచన మంచిది కాదని, విజ్ఞానాన్ని సంపాదించటం లక్ష్యంగా సాగాలని చెప్పారు. కుటుంబ వ్యవస్థ కాపాడుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా 30 శాతం నిరక్షరాస్యత ఉండటంపై రేణుకా అనే విద్యార్థిని ప్రశ్నించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యతనిస్తున్నాయని, మరింత విద్యాభివృద్ధికి కృషి జరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద



వెంకయ్య నాయుడికి ప్రశ్నలు వేస్తున్న విద్యార్థినులు

కుటుంబాలు చదువును మధ్యలోనే ఆపివేస్తున్న విషయంపై కర్నూలుకు చెందిన ఫర్వీన్ అడిగిన ప్రశ్నకు ఉపరాష్ట్రపతి సమాధానం ఇస్తూ ప్రధాని నరేంద్రమోదీ పేదరిక నిర్మూలన, ముద్రా యోజన వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని, వీటి ద్వారా పేదలకు శిక్షణ, ఉపాధి జీవన పరిస్థితులలో మార్పులు వచ్చేందుకు కృషి జరుగుతోందని వివరించారు.

ఆకట్టుకున్న దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన

మద్దిరాల (చిలకలూరిపేట రూరల్) : విద్యార్థులు అభ్యసించిన పాఠ్యాంశాలకు అనుగుణంగా వారికి ఉన్న తెలివితేటలను పరీక్షించేందుకే కేంద్రప్రభుత్వ పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రాంతీయ ఎగ్జిబిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్వీడీ విజయకుమారి చెప్పారు. మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణలోని ఆడిటోరియంలో ఆదివారం దక్షిణ భారత వైజ్ఞానిక పోటీలను ఆదివారం ప్రారంభించి ప్రసంగించారు. ఈ పోటీలకు ఎనిమిది క్లస్టర్‌ల పరిధిలోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు అండమాన్ నికోబార్, యానం, పాండిచేరి కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 94 మంది నవోదయ విద్యార్థులు నమూనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానంగా సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, ఘనవ్యర్థాల నుంచి ప్రయోజనకర ఉత్పత్తుల రూపకల్పనలతో వీటిని ప్రదర్శించారని వివరించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించారు. శరీరంలో చేరిన డ్రగ్స్(ఆల్కాహాల్, నికోటిన్, మారఫన్, కొకైన్, గంజాయి) తదితర మత్తు మందులు బహిష్కృతం చేసే విధానాన్ని నవోదయ విద్యాలయానికి చెందిన 12వ తరగతి బైపీసీ విద్యార్థి మెల్కీ షిఫ్రా వివరించిన తీరు ఆకట్టుకుంది. ఇలా పలువురు విద్యార్థులు



శరీరంలో డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసే విధానం వివరిస్తున్న విద్యార్థిని మెల్కీ షిఫ్రా

ఏర్పాటు చేసిన నమూనాలు ఆలోచింపజేశాయి.

కొనసాగిన కబడ్డీ పోటీలు

విద్యార్థులకు విద్యతో అన్ని విషయాలను అవగతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సీఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో దక్షిణ భారత ప్రాంతీయ స్థాయి 28వ కబడ్డీ పోటీలు రెండో రోజైన ఆదివారం కొనసాగాయి. వైజ్ఞానిక ప్రదర్శన పరిశీలకులు గుణశేఖర్, శ్రీసాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సి.ప్రభాకరరెడ్డి, డిప్యూటీ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య, అధ్యాపకులు బి.ఆదినారాయణ, సుధీర్‌కుమార్,



కర్నూలు, షిమోడా జట్ల మధ్య కబడ్డీ పోటీ

లక్ష్మణరావు, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విజేతలు..

ఆదివారం జరిగిన పోటీల్లో అండర్ – 19 బాలుర విభాగంలో మాండ్యా క్లస్టర్‌పై శ్రీకాకుళం క్లస్టర్ విజయం సాధించింది. అండర్–17 విభాగంలో మాండ్యా క్లస్టర్‌పై కరీంనగర్ క్లస్టర్ గెలుపొందింది. అండర్ –14 విభాగంలో కరీంనగర్ క్లస్టర్‌పై మాండ్యా క్లస్టర్ విజేతగా నిలిచింది. బాలికల విభాగంలో అండర్–19 విభాగంలో భీజాపూర్‌పై శ్రీకాకుళం క్లస్టర్ గెలుపొందింది. అండర్ –17 విభాగంలో కర్నూలు క్లస్టర్‌పై షిమోగా క్లస్టర్ విజయం సాధించింది. అండర్ –14 విభాగంలో కరీంనగర్‌పై మాండ్యా క్లస్టర్ జట్టు గెలుపొందింది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ప్రయో'జనం'

పోలీస్, రవాణా శాఖల 'మీ సేవలు'

- పోలీస్, ఆర్టీవో సేవలు సులభతరం
- ఫిర్యాదులు కూడా మీసేవ ద్వారానే..

తెనాలి రూరల్ : ప్రభుత్వం పౌరులకు అందించే సేవలు ఆన్‌లైన్ విధానం ద్వారా సులభంగా చేరుతున్నాయి. ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా కంప్యూటర్ సహాయంతో ఇంటి వద్ద నుంచే సేవలు పొందే విధంగా ఇప్పుడిప్పుడే ప్రభుత్వాలు అడుగులు ముందుకేస్తున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ శాఖ ఈ విషయంలో కొంచెం ముందుందనే చెప్పాలి. అలాగే పోలీసు, రవాణా శాఖలకు సంబంధించి పలు సేవలు మీ–సేవా కేంద్రాల ద్వారా లభ్యమవుతున్నాయి. సులభతరంగా సేవలు పొందే అవకాశం ఉన్నా, అవగాహన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ స్టేషనుకు వెళ్లకుండా నేరుగా మీ కేంద్రాల ద్వారా కొన్ని ఫిర్యాదులు, అర్జీలు సమర్పించవచ్చు.

సాధారణంగా పోలీస్ స్టేషనుకు వెళ్లాలంటే కాస్తంత బెరుకు ఉంటుంది. విద్యార్థులు తమకు చెందిన సర్టిఫికెట్లు పోగొట్టుకుంటే, పోలీస్ స్టేషనుకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఈలోగా అక్కడి సిబ్బంది రకరకాల ప్రశ్నలు, ఆ వాతావరణం అంటేనే హడలిపోతుంటారు. ఒక్క సర్టిఫికెట్లు పోయాయనే కాదు, ఇంకా పలు సేవలను పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే మీ–సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చు.

పోలీసు శాఖకు సంబంధించి..

ఎవరైనా ఓ వ్యక్తి తన చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు పోగొట్టుకుంటే, గతంలో లాగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ఫిర్యాదు ఇచ్చి, ఇస్తే సరిపోతుంది. సర్టిఫికెట్లు పోయిన ప్రదేశం ఏ స్టేషను పరిధిలోకి వస్తుందో తెలుసుకుని, ఫిర్యాదులో తెలియజేయాలి. ఫిర్యాదును అక్కడి సిబ్బంది స్వీకరించి, పోలీసు శాఖకు సంబంధించి సర్వర్‌కు అప్‌లోడ్ చేస్తారు. అక్కడి నుంచి సంబంధిత స్టేషన్ సిబ్బందికి వీలయినప్పుడు సర్టిఫికెట్ పొందడం కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ఇప్పుడా ఇబ్బంది లేకుండా నేరుగా మీ–సేవా కేంద్రానికి వెళ్లి, తెల్ల కాగితంపై ఫిర్యాదును రాసి అందులోని సిబ్బందికి స్టేషనుకు ఫిర్యాదు వెళుతుంది. వారు పరిశీలించి, బాధితులతో మాట్లాడి, తిరిగి వివరాలను అప్‌లోడ్ చేస్తారు. మీ–సేవలో మూడు రోజుల్లో సర్టిఫికెట్ పొందే వీలుంటుంది. ఇవేగాక ప్రైవేటు శుభకార్యాలకు బందోబస్తు, మైక్ అనుమతులు, ఉద్యోగాలకు సంబంధించి అవసరమయ్యే క్యారెక్టర్ / ఎన్‌వోసీ, వాహనాలకు సంబంధించి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు వంటి సేవలు కూడా మీ సేవ ద్వారా పొందవచ్చు.

రవాణా శాఖకు..

రవాణా శాఖకు సంబంధించి పలు సేవలు మీ సేవా కేంద్రాల ద్వారా లభిస్తున్నాయి. ముఖ్యంగా లెర్నర్ లైసెన్సు (ఎల్ఎల్ఆర్), డ్రైవింగ్ లైసెన్సులకు స్లాట్ బుక్ చేసుకోవడం మీ సేవా కేంద్రాల ద్వారానే జరుగుతుంది. ఎస్ఎల్ఆర్ / డీఎల్ అవసరమైనవారు మీ సేవా కేంద్రాలకు వెళ్లి, విచారిస్తే స్లాట్ ఖాళీ ఉన్న తేదీలను అక్కడి సిబ్బంది తెలియజేస్తారు. వాటిల్లో మనకు సౌలభ్యంగా ఉండే తేదీని ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవచ్చు. అతేకాక, పబ్లిక్ (పసుపు రంగు నంబరు ప్లేట్లు ఉన్న) వాహనాలకు సంబంధించి త్రైమాసిక పన్ను చెల్లింపు మీ–సేవా కేంద్రాల ద్వారానే జరుగుతుంది. ఈ సేవలన్నింటికి నిర్ణీత రుసుములు ఉన్నాయి. ఉదాహరణకు మైకు అనుమతికి, ఎన్ని మైకులు వినియోగిస్తారు, ఎన్ని రోజులకు కావాలి అన్న అంశాలను పరిశీలించి, తగిన రుసుమును మీ–సేవా సిబ్బంది తెలియజేస్తారు. ఇలా రుసుం చెల్లించి సులభంగా సేవలను పొందవచ్చు.

భవిష్యత్‌లో మదర్సా మరింత అభివృద్ధి చెందాలి..

మజ్లిసె ఇల్‌మియా ఏపీ. తెలంగాణ అధ్యక్షుడు మౌలానా అక్బర్

జగ్గయ్యపేట అర్బన్ : అత్యంత అరుదైన మదర్సా జామియా ఇస్లామియా రౌజతుల్ బనాత్ (అరబిక్ పాఠశాల) జగ్గయ్యపేటలో ఉండటం అభినందనీయమని మజ్లిసె ఇల్ మియా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు మౌలానా ముఫ్తి సయ్యద్ అక్బర్ సాహెబ్ పేర్కొన్నారు. మదర్సాలో ఐదేళ్ల ఆలీం కోర్సును పూర్తి చేసిన సందర్భంగా ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో డిగ్రీ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ మహ్మద్ అక్బర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలీం కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన 47 మంది విద్యార్థినులకు పట్టాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అక్బర్ సాహెబ్ మాట్లాడుతూ జగ్గయ్యపేటలో ఉన్న మదర్సా భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సుమారు 3 వేల మంది ముస్లింలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మతాధిపతులు ముఫ్తి అబ్దుల్ మొగిని సాహెబ్ (హైదరాబాద్), మౌలానా ఫసి ఉద్దీన్ (వరంగల్), మౌలానా అబ్దుల్ హాలీ (బద్వేల్), స్థానిక మత పెద్దలు షేక్ ఖాజా మొహిద్దీన్ (ముఫ్తి)తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది ముఫ్తిలు, ఆలీం సాహెబ్‌లు, మత గురువులు, మహిళలు పాల్గొన్నారు.

29న శతాధిక కవితార్చన

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీ శతాధిక కవితార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశ్వమాతా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నిడుమోలు రమా సత్యనారాయణ ఒక ప్రకటలో తెలిపారు. బీఆర్‌టీఎస్ రోడ్డులోని గాయత్రి కన్వెన్షన్ హాల్‌లో 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత వెన్నెలకంటి, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బీవీ. రమణారావు పాల్గొంటారని తెలిపారు. పుస్తకావిష్కరణలు, కవి పండిత సత్కార కార్యక్రమాలుంటాయని వెల్లడించారు.

జేఎమ్ఎస్ యోగభారతి ఆధ్వర్యంలో..

29 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సంగీత కళాశాల నుంచి బీఆర్‌టీఎస్ రోడ్డులో భాషా యాత్ర పేరుతో ర్యాలీ నిర్వహించనున్నట్లు యోగ భారతి నిర్వాహకులు జంగం విజయకుమార్ తెలిపారు.

శిలంబం పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్ : 3వ రాష్ట్రస్థాయి శిలంబం (కర్ర సాము) పోటీలు ఆదివారం స్థానిక బీఆర్ స్టేడియంలో జరిగాయి. జెడ్పీ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, అర్బన్ అడిషినల్ ఎస్పీ వైటీ. నాయుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జానీమూన్ మాట్లాడుతూ కర్ర సాముతో శరీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. వైటీ. నాయుడు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆత్మరక్షణకు దోహదపడే క్రీడ కర్రసాము అని చెప్పారు. అసోసియేషన్ చైర్మన్ పోత్తూరి రామకృష్ణారావు, శివ శంకర్, పొత్తూరి గురుబ్రహ్మం, సీహెచ్ కోటేశ్వరరావు, పొత్తూరి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో పెరిగిన రైతు ఆత్మహత్యలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పీ. మధు

ప్రొద్దుటూరు (కంకిపాడు) : టీడీపీ పాలనలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని, రైతు సంక్షేమం పూర్తిగా అటకెక్కిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పీ. మధు విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, రైతాంగ సమస్యలపై ప్రొద్దుటూరు స్థూపాల సెంటరులో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గిట్టుబాటు ధర కోసం డెబ్బై ఏళ్లుగా పోరాటం సాగిస్తున్నామన్నారు. టీడీపీ, బీజేపీలు గిట్టుబాటు ధర కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. చంద్రబాబు మూడో పర్యాయం అధికారంలోకి వచ్చి, వ్యవసాయ సంక్షేమ విధానాలకు స్వస్తి పలికారని మండిపడ్డారు. గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం దిగుమతుల పేరుతో స్వదేశీ వ్యవసాయ, పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఆత్మహత్యలు పెరిగాయన్నారు. సుబాబుల్ రైతుకి గిట్టుబాటు ధర అందించలేక పోతోందని విమర్శించారు. రుణమాఫీ అమలు, పంటలకు గిట్టుబాటు ధర కల్పనపైనా పార్లమెంటులో ప్రత్యేక చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ఈనెల 17న కంచికచర్ల నుంచి రైతాంగ పాదయాత్ర చేపట్టామన్నారు.

చంద్రబాబుకి పోయేకాలం వచ్చింది..

చంద్రబాబుకి, ఆ ప్రభుత్వానికి పోయే కాలం వచ్చిందని మధు అన్నారు. ఉప రాష్ట్రపతి పౌర సన్మానం కోసం విద్యార్థులు, డ్వాక్రా, అంగన్‌వాడీ, రేషన్ డీలర్లను సైతం రోడ్డుకు లాగాడని, సీఎంకు పోయే కాలం వచ్చిందా? అని జనం తిట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నంద్యాలలో నోట్లు కుమ్మరించారని, డబ్బు పంచి, ఓట్లు కొని, అధికారంలోకి రావాలని చూస్తున్నారని, డబ్బు పంచటం, దోచుకోవటం పనిగా టీడీపీ పని చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ ఎక్కడ వదిలేస్తుందోనన్న భయంతోనే వెంకయ్యకు పౌర సన్మానం నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, వీ. కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆర్. రఘు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. హరిబాబు, వై. నర్సింహారావు, డివిజన్ కార్యదర్శి శివ నాగేంద్రం, నాయకులు పంచకర్ల రంగారావు, ఈడా కోటేశ్వరరావు, గుర్రం కుమారి, చౌటపల్లి రవి, తాడంకి నరేష్, దాకరపు సుందరం తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అంధుల నృత్య ప్రదర్శన



గురువు నాగరాజు, భరతనాట్య బృందం సభ్యులను సన్మానిస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

విజయవాడ కల్చరల్ : తప్పని అడుగులు, స్వరాలకు అనుగుణంగా నడక, సమయం తప్పని నృత్య విన్యాసాలు.. వెరసి అంధుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. సువర్ణ వెంకటేష్ నృత్య పర్యవేక్షణలో బెంగళూరుకు చెందిన ఆర్టిక్యులేట్ ఎబిలిటీ బృందంలోని సభ్యులైన అంధులు ప్రదర్శించిన భరతనాట్య విన్యాసాలు మనోహరంగా సాగాయి. భాషా సాంస్కృతిక శాఖ వారాంతపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగీత కళాశాలలో భరతనాట్య ప్రదర్శన నిర్వహించింది. కార్యక్రమాలను నాట్యాచార్య నాగరాజ్ పర్యవేక్షించగా, బూసే గౌడ, గురుప్రసాద్, సతీష్‌రావ్, శివస్వామి నృత్యాలను అభినయించారు. నృత్యాలను ప్రారంభించిన డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కళా ప్రదర్శనలకు అంధత్వం అడ్డుకాదని కళాకారులు నిరూపించారని అభినందించారు. సాధన ద్వారా ఉన్నత శిఖరాలకు చేరు కోవచ్చునని చెప్పారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ భాషా సంస్కృతుల అభివృద్ధికి తమ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రతి వారం సంగీత, నృత్య అంశాలకు వేదికగా సంగీత కళాశాల నిలుస్తోందని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో వారాంతపు కార్యక్రమాలు నిర్వహించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, ది కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులను అతిథుల చేతుల మీదుగా సత్కరించారు.





సంగీత కళాశాలలో ఆర్టిక్యులేట్ ఎబిలిటీ బృంద సభ్యుల నాట్య ప్రదర్శనలు

వేప కషాయంతో గులాబీ రంగు పురుగుకు చెక్

ఈవారం వ్యవసాయ సూచనలు


గులాబీ రంగు పురుగు

జిల్లాలో చాలా ప్రాంతాల్లో సాగుచేస్తున్న పత్తిని గులాబీ రంగు పురుగు ఆశించింది. దానిని సకాలంలో గుర్తించి, నివారించాలి. లేకుంటే దిగుబడులు పడిపోతాయి. గులాబీ రంగు పురుగు తన గుడ్లను గూడ, పువ్వు, రక్షక పత్రాల మధ్యలో, మొగ్గలపై పెడుతుంది.

- పొదిగాక గొంగళి పురుగులు వెంటనే కాయలోకి ప్రవేశించడం వల్ల రసాయన పురుగు మందుల వినియోగం కంటే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా వీటి ఉధృతిని కొంత వరకు తగ్గించవచ్చు.
- పంట విత్తిన 45 రోజుల నుంచి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి. వరుసగా 3 రోజులు 8 తల్లి రెక్కల పురుగుల పడటం గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- కింద రాలిపోయిన మొగ్గలు, పిందెలను, పగలకుండా ఉండిపోయిన గుడ్డు కాయలను ఏరి నాశనం చేయడం ద్వారా తొలిదశలో పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.
- ట్రైకోగ్రామా పరాన్న జీవులను ఎకరానికి 60వేల చొప్పున పూత పూర్తిస్థాయిలో ఉన్నప్పుడు విడుదల చేయడం వల్ల పురుగు గుడ్ల దశను నివారించవచ్చు.
- గులాబీ రంగు కాయ తొలుచు పురుగు గుడ్లను గమనించడం కష్టం కనుక తొలుత గుడ్లను పొదగకుండా 5శాతం వేప గింజల కషాయం లేదా 5 మిల్లీలీటర్ల వేప నూనెను ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఆర్థిక నష్ట పరిమితి దాటినట్లయితే క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్ల లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మిల్లీలీటర్ల లేదా ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్ల లేదా థయోడికార్బ్ 1.5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో అంతర కృషికి అనువైన సమయం

మొక్కజొన్న విత్తిన 20, 35 రోజుల దశలో పైరుతో పాటుగా మొలచి పెరుగుతున్న కలుపు మొక్కల నివారణకు సాళ్ల మధ్య అంతరకృషి చేయాలి. అంతరకృషి చేయడానికి అవకాశం లేని చోట్ల కలుపు మందులు ఉపయోగించి కలుపు నివారణ చేపట్టవచ్చు.

- 2,4డీ అమోనియం సాల్టు(58శాతం) ఎకరానికి 400 మిల్లీలీటర్లు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే వెడల్పు ఆకుల కలుపు మొక్కలు, లేతదశలో ఉన్న తుంగను నివారించవచ్చు.
- గడ్డిజాతి, వెడల్పాటి కలుపు ఉన్నప్పుడు మొక్కజొన్న మొక్కల పైన పడకుండా తగిన జాగ్రత్తతో పారాక్వాట్ (24శాతం) మందు ఒక లీటరు/ఎకరా చొప్పున 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేసి కలుపు నివారణ చేయవచ్చు.
- టెంబోట్రయాన్ (34.4శాతం) 115 మిల్లీలీటర్లు/ ఎకరా లేక టోప్రామిజోన్ (33.6శాతం) 30 మిల్లీలీటర్లు/ ఎకరా మొక్కజొన్న విత్తిన 20–30 రోజులకు పిచికారీ చేసి మొక్కజొన్న పెరిగే దశలో అన్ని రకాల కలుపు మొక్కలను నివారించవచ్చు.
- ఈ మందుల వల్ల మొక్కజొన్న పైరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. మొక్కజొన్నలో 45 రోజుల వరకు కలుపు లేకుండా యాజమాన్యం చేస్తే, ఆ తరువాత పైరు పెరిగి సాళ్ల మధ్య దూరం కమ్ముకోవడం వల్ల కలుపు బెడద ఉండదు.

వరిలో..

- వరి నాట్లు ఆలస్యమైనప్పుడు పైరును ఉల్లికోడు ఆశించే అవకాశం ఉంది. నాటిన తర్వాత ఈ పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటినట్లయితే ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ లేదా ఫోరేట్ 10జీ 5 కిలోలు నాటిన 10–15 రోజుల మధ్య వేసి నివారించాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మరలా 15 రోజులకు క్లోరోపైరిఫాస్ 2 మిల్లీలీటర్ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వరి తర్వాత వరి పండించే విధానంలో తెగుళ్ల అధికంగా పంటను ఆశించడానికి అవకాశం ఏర్పడుతుంది. కనుక రెండో పంట (దాళ్వా) తరువాత, నాట్లకు ముందు పొలంలో గత పంట అవశేషాలు, కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలి.

మినుము/పెసరలో తెగుళ్ల నివారణ ఇలా..

తలమాడు లేదా మొవ్వుకుళ్లు : ఇది వైరస్ వల్ల కలిగే తెగులు. దీని వ్యాప్తికి తామర పురుగులు దోహదపడతాయి. ముఖ్యంగా బెట్ట వాతావరణంలో ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. మొక్క పెరిగే తలభాగం మాడి మొక్కలు ఎండిపోతాయి. ఆకుల అంచులు వెనకకు ముడుచుకొని గిడసబారి రాలిపోతాయి. ఈనెల రక్త వర్ణానికి మారతాయి. ఈ తెగులును నివారించాలంటే తామర పురుగులను నియంత్రించాలి. వీటి నివారణకు 200 గ్రాములు ఎసిఫేట్ లేదా 320 మిల్లీలీటర్లు మోనోక్రోటోఫాస్ లేదా ఫిప్రోనిల్ 300 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 400 మిల్లీలీటర్లు లేదా స్పైనోశాడ్ 60 మిల్లీలీటర్లు ఉధృతిని బట్టి వారం రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి. ఒక అడుగు ఎత్తులో నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 20 ఉంచినట్లైతే తామర పురుగుల ఉధృతిని తెలుసుకొనవచ్చును.

పల్లాకు తెగులు (ఎల్లో మొజాయిక్) : పల్లాకు తెగులు సోకిన మొక్కలు, ఇతర కలుపు మొక్కలను పీకి నాశనం చేయాలి. ఈ వైరస్ తెగులు సంక్రమణకు తెల్లదోమ వాహకంగా ఉపయోగపడుతుంది. పైరుపై ఒక అడుగు ఎత్తులో పసుపు రంగు రేకులను గానీ అట్టలను గానీ ఉంచి వాటి మీద ఆముదం లేక గ్రీజు గానీ పూసినట్లయితే తెల్లదోమ ఉధృతిని తెలుసుకొనవచ్చు.

తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.25 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేక మెటాసిస్టాక్స్ 2 మిల్లీలీటర్లు లేక ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు చొప్పున లీటరు నీటికి కలిపి పురుగుల ఉధృతిని బట్టి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

ఆకుమచ్చ తెగులు : ఈ తెగులు సోకిన ఆకులపై గోధుమ రంగు గుండ్రని చిన్న చిన్న మచ్చలు కనిపించి అనుకూల వాతావరణ పరిస్థితుల్లో ఈ మచ్చలు పెద్దవై ఆకులు ఎండి రాలిపోతాయి. దీని వలన కాయల్లో గింజలు సరిగా నిండవు. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాముల మాంకోజబ్ లేదా 1 గ్రాముల క్లోరోథలోనిల్ లేదా గ్రాము' కార్బెండిజిమ్ లేదా గ్రాము థయోఫినేట్ మిథైల్‌ను కలిపి వాడటం ద్వారా ఆకుమచ్చ తెగులుతో పాటు బూడిద తెగులును కూడా నివారించవచ్చు.

9న ఆర్థిక మంత్రుల సమావేశం ఎదుట నిరసన

చిలపల నూలుకు జీఎస్టీ విధించడంపై చేనేత కార్మిక సంఘాల హెచ్చరిక


సమావేశంలో పాల్గొన్న నేతలు

మంగళగిరి : జీఎస్టీపై సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న దేశంలో వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా అక్కడ నిరసన తెలపనున్నట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ తెలిపారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేనేత రంగంపై ఎలాంటి పన్ను విధించలేదని చెప్పారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ పాలన సమయంలోనే చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పన్నులు విధిస్తున్నారని విమర్శించారు. గతంలో బీజేపీ, టీడీపీ పాలనలోనే చేనేతకు అత్యవసరమైన చిలపల నూలుపై 9.2 శాతం పన్ను విధించి ఆ రంగాన్ని దెబ్బతీశారన్నారు. చేనేత కార్మిక సంఘాల ఆందోళనతో.. మరలా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ ముఖ్యమంత్రిగా అప్పట్లో కేంద్రంలో ఉన్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పన్ను రద్దు చేయించారని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు చిలపల నూలుపై 5 శాతం జీఎస్టీ విధించారన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జరగనున్న ఆర్థిక మంత్రుల సమావేశంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి తమ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఆ నిరసన కార్యక్రమంలో చేనేత కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పోలా రామాంజనేయులు, కట్టా శివదుర్గారావు, కారుపర్తి ఆంజనేయులు, కౌతారపు వెంకటేశ్వరరావు, గోరు రాజు, పిచ్చుక ఆదిశేషు, దీపాల సత్యనారాయణ, ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్‌తో జీవితానికి భద్రత

కార్మిక శాఖ జిల్లా అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్


మాట్లాడుతున్న కార్మిక శాఖ జిల్లా అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్

మంగళగిరి : పీఎఫ్‌తో కార్మిక కుటుంబాల జీవితాలకు భద్రత ఉంటుందని జిల్లా కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ వైడీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని చిల్లపల్లి నాగేశ్వరరావు కల్యాణ మండపంలో ఆదివారం కార్మికులకు పీఎఫ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పీఎఫ్ చెల్లించడం వలన సర్వీసు ఆరేళ్లు దాటితే హౌసింగ్, హెల్త్ లోన్లు పొందవచ్చని చెప్పారు. వరుసగా పదేళ్లు పీఎఫ్ చెల్లిస్తే అదే కార్మికుడికి 58 ఏళ్లు దాటాక నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ అందుతుందని తెలిపారు. అలాగే, ప్రమాదవశాత్తూ విధులలో ఉన్నప్పుడు చనిపోతే రూ.6.50 లక్షల వరకు కుటుంబానికి ఇన్సూరెన్స్ కింద అందుతుందన్నారు. యాజమాన్యాలు ప్రతి కార్మికుడి తరఫున తప్పనిసరిగా పీఎఫ్ చెల్లించాలని ఆయన సూచించారు. లేదంటే తమ దృష్టికి తీసుకువస్తే యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు పీఎఫ్ చెల్లించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై ఆసుపత్రి నర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు ఏటుకూరు గంగాధరరావు, ఈపీఎఫ్ రాష్ట్ర యూనియన్ నాయకులు కె. నాగరాజు, నర్సింగ్ యూనియన్ కార్యదర్శి మాధవి, యూనియన్ నాయకురాళ్ళు వరలక్ష్మి, మల్లేశ్వరి, విజయకుమారి, శాంతకుమారి, రాణి, ఎంపీటీసీ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన కడప, అనంతపురం క్రికెట్ మ్యాచ్

నరసరావుపేట ఈస్ట్ : ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఏసీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో కడప, అనంతపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 128 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 105 పరుగులు చేసింది. కడప జట్టులోని రెడ్డి ఇంద్రగంగూలి 4 వికెట్లు, హుస్సేన్ 6 వికెట్లు సాధించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత సాధించిన కడప జట్టుకు 3 పాయింట్లు, అనంతపురం జట్టుకు 1 పాయింట్ లభించింది. పోటీలను అండర్ 16 రాష్ట్ర సెలెక్టర్ కె. కృష్ణమోహన్, అండర్ 16 జిల్లా సెలెక్టర్ టి. అమర్‌నాథ్, ఏసీఏ కోచ్ వి. కృష్ణ, సభ్యులు సీతాపతిరావు, గ్రౌండ్ కోఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పరిశీలించారు.

ఎవరికీ ఇబ్బంది కలగకుండా చవితి వేడుకలు నిర్వహించాలి

రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు



గుంటూరు ఈస్ట్ : ఎవరికీ ఇబ్బందులు కలగకుండా వినాయకచవితి వేడుకలు పోలీసుల నిబంధనల మేరకు నిర్వహించాలని రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. తన కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ చవితి వేడుకల్లో, నిమజ్జన సమయంలో పోలీసులు అనుమతించిన మేరకు సౌండ్ బాక్స్‌లను వినియోగించాలన్నారు. ఉత్సవం నిర్వహించే ఆయా ప్రాంతాలను బట్టి 5, 10 డెసిబుల్స్ ఫ్రీక్వెన్సీకి మించకుండా నిర్దేశించిన సమయాలలో మాత్రమే సౌండ్ బాక్సులు వాడాలన్నారు. గుండె జబ్బులు, వృద్ధులు, చంటి పిల్లలు, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సౌండ్ బాక్సులను వినియోగించాలని సూచించారు. నిమజ్జనం తేదీ, సమయం, ఊరేగింపుగా వెళ్లే రూటు తప్పనిసరిగా పోలీసులకు ముందస్తుగా తెలియచేయాలన్నారు. ఊరేగింపులో మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఊరేగింపు నిర్వహించాలని కోరారు. నిమజ్జన సమయంలో మహిళలు, పిల్లలు నీటిలోకి వెళ్లకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ఊరేగింపుల్లో అశ్లీల నృత్యాలు నిషేధించామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకలు, ఊరేగింపు సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.

బైబై గణేశా..





తాడేపల్లి వద్ద కృష్ణానదిలో నిమజ్జనం అవుతున్న గణనాథుడు



గుంటూరు నగరం సంగడిగుంట, ఫ్యాక్టరీ వీధిలో ఊరేగింపుగా వస్తున్న వినాయకుడు

వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జనానికి జిల్లా వ్యాప్తంగా ఆదివారం తరలివెళ్లారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయకుడి విగ్రహం ఉంచి మేళతాళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. సమీపంలోని నదులు, కాల్వలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

-సాక్షి నెట్‌వర్క్



గుంటూరులో నిమజ్జనానికి ఉరేగింపుగా వస్తున్న వినాయకుడి విగ్రహాలు



రెంటచింతలలోని రెంటాల ఆటో సెంటర్లో వినాయకుని విగ్రహాలతో పాటు మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ఊరేగించారు. అనంతరం కృష్ణా నదిలో వైఎస్సార్ విగ్రహం శుద్ధి చేసి తిరిగి యథాస్థానంలో పెట్టారు.




మాచవరంలో వర్షంలోనూ గణేష్ ఊరేగింపు

రైఫిల్ షూటింగ్‌లో క్రీడాకారుల ప్రతిభ

గుంటూరు స్పోర్ట్స్ : చెన్నైలో ఈ నెల 21 నుంచి 27 వరకు జరిగిన 9వ సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ పోటీల్లో తమ క్రీడాకారులు 5 టీమ్ ఈవెంట్స్, ఒక వ్యక్తిగత విభాగంలో 15 పతకాలు సాధించారని ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ కోచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం స్థానిక అమరావతి రోడ్డులోని అకాడమీలో జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సౌత్ జోన్ పోటీల్లో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 14 నుంచి 27వ తేదీ వరకు ముంబైలో జరిగే ప్రీ ఓపెన్ నేషనల్ షూటింగ్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.

సాక్షి మైత్రి మహిళ శిక్షణ తరగతులు

పాతగుంటూరు : సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మెహందీ, నెయిల్ ఆర్ట్ కోర్సులో శిక్షణ తరగతులు ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్నారు. కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, చిల్డ్రన్ స్పెషల్ డిజైన్స్, అరబిక్ డిజైన్స్, బెంగాల్ డిజైన్స్, ఇండియన్ డిజైన్స్, పార్టీ మెహందీ(టటూస్ స్టైల్ విత్ గ్లిట్టర్స్), బేసిక్ నెయిల్ ఆర్ట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు పేరు నమోదు చేయించుకోవాలి. ఫీజు రూ.600 చెల్లించాల్సి ఉంది. వివరాలకు షీ షైన్ హెర్బల్ బ్యూటీ పార్లర్, గాయత్రి బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, ఆపోజిట్ విజేత సూపర్ మార్కెట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరులో కానీ, సెల్ : 96663 72301 నంబరులో సంప్రదించగలరు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తారు. శిక్షణకు వచ్చే వారు మెహందీ కోన్స్, సిజర్స్, సెల్లో టేప్, పాలిథిన్ కవర్స్, లాంగ్ ప్లెయిన్ నోట్ బుక్, పెన్సిల్ తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంది.


జె. లక్ష్మీప్రసన్న, మార్కెట్ ఏరియా, తెనాలి


ప్రసన్న కుమార్, చెరుకుపల్లి



శ్రీసూర్యప్రకాష్, అచ్చంపేట (పోస్టు) (మం), గుంటూరు జిల్లా


పి. భాస్కర్‌రెడ్డి, ఐపీడీ నగర్, గుంటూరు


కె. టీను, అమరావతి రోడ్డు, గుంటూరు


వంశీ మణికంఠ, విద్యాధరపురం


కృష్ణకుమారి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా


వి. మల్లేశ్వరి, బాలసాయి ఫణీంద్రరెడ్డి, పోలిరెడ్డి, చెరుకుపల్లి


కె. నాగదివ్య, దుర్గాజగదీశ్వరవరప్రసాద్, వెంకటనిశ్చయ్‌కుమార్, మాచర్ల


గణేష్, తుమ్మలచెరువు, పిడుగురాళ్ల మండలం


ఎం. మణికంఠ, కండ్లగుంట, నకరికల్లు మండలం


శ్రీలక్ష్మి, రేపల్లె పోస్టు, గుంటూరు జిల్లా

గణమైన జ్ఞాపకం

వినాయకచవితిని పురస్కరించుకుని 'కార్పొరేట్ వెంచర్స్' ఆధ్వర్యంలో 'సాక్షి' తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ తలపెట్టిన మంచి ఆలోచనను ప్రతి ఒక్కరూ ఆహ్వానించారు. 'సాక్షి' వాట్సప్‌కు విరివిగా ఫొటోలు పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినాయకచవితి నాడు మట్టి విగ్రహానికి పూజలు చేసి వాటితోనే సెల్ఫీలు దిగి పంపారు. పర్యావరణం ప్రగతికి మార్గమంటూ 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.. - సాక్షి, గుంటూరు


బి. గాయత్రి, ధన, కోటమ్మతల్లపల్లి, మాచర్ల మండలం


ఎం. వెంకటరమణ, జ్యోతి, నరసరావుపేట





ఎన్. ఆషా, కొప్పర్రు, పెదనందిపాడు మండలం




ఎం. ధాన్యసంహిత, పెదరావూరు, తెనాలి మండలం


శ్యామ్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా


ఎస్. రేణుశ్రీతన్మయి, వసంతరాయపురం, గుంటూరు


చరిత, యనమలకుదురు


ఎన్. శ్రీకాంత్, కంకటపాలెం, బాపట్ల మండలం. గుంటూరు జిల్లా


జి. భరత్, మార్కండేయనగర్, చిలకలూరిపేట


నవ్య, ఎన్‌జీవో కాలనీ, గుంటూరు



ధీరజ్ నాయక్, విజయవాడ

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


ఎన్. వెంకటమానస, పాతూరు, నరసరావుపేట, గుంటూరు జిల్లా


సీహెచ్ అనూరాధ, వినుకొండ


సందీప్, పెనుమాక, తాడేపల్లి మండలం